RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 14 నవంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:139

# ప్రపంచ పెట్టుబడి దారులకు




## ఉత్తమ గమ్యస్థానం హైదరాబాద్

### హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రాధాన్యం

**USISPF వార్షిక సమ్మిట్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**USISPF వార్షిక సమ్మిట్‌లో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ప్రదర్శన**

**ముఖ్యమంత్రి విజన్‌పై ప్రశంసలు కురిపించిన టెక్ దిగ్గజాలు**

ఢిల్లీ: అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో (USISPF) ముఖ్యమంత్రి ప్రసంగించారు.

తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు.

డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ORR-RRR మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా ౦1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుంది" అని అన్నారు.

హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల (గ్లోబల్ సౌత్) విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు.

భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని...

హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు.



తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో జరిగిన US-India Strategic Partnership Forum (USISPF) వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది.

రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్: జాన్ ఛాంబర్స్, సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా (బోల్డ్), సాధించగలిగేలా ఉంది.

ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది.

గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం..: డా. ముఖేష్ ఆఘి, USISPF అధ్యక్షుడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే TelanganaRising గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం.

## బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి (నవంబర్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ మహనీయుడిని స్మరించుకున్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని బాల బాలికలందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.బాలలను జాతి సంపదగా భావించి వారి మెరుగైన భవితవ్యానికి కృషి చేయాలన్న నెహ్రూ ఆకాంక్షల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులన్న నెహ్రూ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్యా రంగంలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువుతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం పేదల నేస్తం!

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల

### రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా

**పాలేరు (ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)** పాలేరు నియోజకవర్గం కూసుమంచి పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ



రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారుమత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సన్నద్ధం:

### జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



జీహెచ్ఎంసీ 13, నవంబర్ 2025:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సన్నద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

ఈ నెల 14 వ తేదీన ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్ లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు.

నోటా తో కలిపి 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున

ఈసీఐ నుండి ప్రత్యేక అనుమతి తీసుకుని ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గరిష్టంగా 10 రౌండ్ లు చేస్తారని చెప్పారు.

కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ

సాధారణ పరిశీలకులు , ఈసీఐ బృందం పరిశీలిస్తారని చెప్పారు.

కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారని అన్నారు.

LED స్క్రీన్ ద్వారా, EC యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్ లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.

జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి సాయిరాం, విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

**14 నవంబర్ 2025 శుక్రవారం**

# ఆర్టీసీ లో రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశాలు అన్వేషించాలి..

**నగరంలో పెరుగుతున్న కొత్త కాలని లకు అనుగుణంగా బస్సు రూట్ లు పెంచేలా స్టడీ చేయండి.**

**కారుణ్య నియామకాల కింద నియమించబడిన కండక్టర్ ల ప్రొవిజన్ పిరియడ్ 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు తగ్గించేలా పరిశీలించండి**

**నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపో లపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు .. లాభాల్లోకి వచ్చేలా ఆయా డిపోలకు ప్రత్యేక కార్యాచరణ**

**అరంఘార్ లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణం కోసం ఆర్టీసీ , పోలీస్ శాఖల భూ బదలాయింపు పై చర్చించాలి.**

**నగరంలో కొత్త బస్సు డిపో లకు స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి**

**బస్సు ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు**

**ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీ లో బస్ టెర్మినల్ ఏర్పాటు ,బస్సు సౌకర్యాల పై అధ్యయనం చేయాలి**

**త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కండక్టర్ లు ,డ్రైవర్లు ఇతర ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తా -ఆర్టీసీ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్**



మహా లక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించింది. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో %ఆ% టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వర్టైజ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు.

ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు ,వికారాబాద్ , బీహెచ్ఈఎల్ , మియాపూర్ , కుషాయిగూడ , దిల్ సుఖ్ నగర్ , హకీంపేట్ , రాణిగంజ్ , మిథాని తో పలు పలు డిపో లు నష్టాల బారిన ఉండడానికి గల కారణాలు , స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశి చారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నందున పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన చార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న కొత్త కాలని లకు ,నగరానికి సంబంధించిన వారు ఉదాహరణగా కొల్లూరు వద్ద డబుల్ బెడ్ రూం ల వద్ద నివసిస్తున్న వేలాది మందికి రవాణా సౌకర్యాలు కల్పించడానికి డిమాండ్ కు అనుగుణంగా కొత్త రూట్ లలో బస్సులు నడిపించేలా స్థానిక డీఎం ఇతర ఆర్టీసీ అధికారులతో ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఒక నివేదిక ను రూపొందించి బస్సులు నడిపేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 578 బస్సులు కొత్తగా రాష్ట్రంలో రోడ్డెక్కాయి. త్వరలో మరిన్ని కొత్త బస్సులు రానుండడంతో వాటిని ప్రయాణికుల ట్రాఫిక్ ఎక్కువగా ప్రాంతాల్లో నడిపించాలని సూచించారు.

ఇప్పటికే ఆర్టీసీ లో 1000 ఆర్టీసీ డ్రైవర్లు ,743 శ్రామిక్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్వ్యూ దశలో ఉండడంతో నియామకాలు వేగంగా పారదర్శకంగా జరిగేలా పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే డిసెంబర్ చివరిలోపు 84 ట్రాఫిక్ సూపర్వైజర్ ట్రైనీ ,114 సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నియామక ప్రక్రియ టీజీపీఎస్సీ లేదా పోలీస్ బోర్డు ద్వారా నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాల కింద చేరిన ఆర్టీసీ కండక్టర్లకు ఉన్న మూడు సంవత్సరాల ప్రొవిజన్ రెండు సంవత్సరాలకు తగ్గించేలా పరిశీలించాలని అధికారులకు సూచించారు. మేడారం జాతర సమీపిస్తుండటంతో ములుగు బస్ స్టేషన్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. డిసెంబర్ లోపు స్లాబ్ పనులు పూర్తి చేయాలని జాతర సమీపిస్తుండటంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం , పెద్దపల్లి జిల్లా బస్సు డిపో పనుల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలు వచ్చే లోపు మంథని బస్ స్టేషన్ ఆధునీకరణ పూర్తి కావాలని ఆదేశించారు. మధిర బస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. హుజూర్ నగర్ ,కోదాడ బస్ స్టేషన్ ల శంకుస్థాపన వారం రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మిర్యాలగూడ అప్ గ్రేడేషన్ పనులు ప్రారంభించాలని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీ లో బస్ టెర్మినల్ నిర్మాణం , బస్ సౌకర్యాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా కొత్త డిపో లకు అవసరమైన స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని తెలిపారు. నగరంలో నలువైపుల బస్ స్టేషన్ లు ఉండేలా జెబిఎస్ మాదిరి ఆరంఘర్ లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మించడానికి ఆర్టీసీ ,పోలీస్ శాఖ కి సంబంధించిన భూ బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉప్పల్ కూడా నిర్మించడానికి అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. రవాణా శాఖ సీజ్ చేసిన వాహనాలు బస్సు డిపో లో చాలా కాలంగా పేరుకుపోవడంతో వారికి సమయం ఇచ్చి యాక్షన్ వేయాలని సూచించారు. ఆర్టీసీ లో ప్రమాదాలను తగ్గించడానికి తొలి దశలో లహరి , రాజధాని , గరుడ బస్సుల్లో అమలవుతున్న డ్రైవర్ మానిటరింగ్ సిస్టం ను పని తీరును అడిగి తెలుసుకున్నారు . దీని ద్వారా డ్రైవర్ నిద్ర ఉపక్రమించే సూచనలు కానీ ,మొబైల్ వాడుతున్నప్పుడు మానిటరింగ్ చేస్తూ అప్రమత్తం చేస్తుంది. ఇక ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్ లకు నిరంతరం శిక్షణ ప్రతి బస్సు కి ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరి నిర్ణయాన్ని కఠినతరం చేయాలని పేర్కొన్నారు. డ్రైవర్లకు నిరంతరం మెడికల్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్లకు నిరంతర శిక్షణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే ఆర్టీసీ ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ఇది విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్సుల్లో అమలు చేసేలా కార్యాచరణ తీసుకోవాలని ఆదేశించారు. తార్నాక హాస్పిటల్ లో రోగుల బంధువుల కోసం ఏర్పాటు చేస్తున్న డార్మిటరీ రూం ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ఫంక్షన్ హాల్ లు వస్తున్న ఆదాయం ఖర్చులు వివరాల పై ఆరా తీశారు. దీని ద్వారా మరింత ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఆర్టీసీ మహిళా సంఘాలు ద్వారా 600 బస్సులు అద్దె ప్రాతిపదికన నడిపించాలని సెర్ప్ తో ఒప్పందం చేసుకుంది . ఇప్పటి వరకు 150 బస్సులు మహిళా సంఘాలు ఆర్టీసీ తో సంయుక్తంగా నడుస్తున్నాయి. మిగిలిన 450 బస్సులు కూడా మహిళా సంఘాల ద్వారా తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది మేడారం జాతర కోసం 3490 బస్సులు నడపగా 16.83 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ లో ప్రయాణించారు. ఈసారి జాతర కు 20 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ లో ప్రయాణిస్తారని అంచనా వేస్తూ 3800 బస్సులు నడపడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.

సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈసీ స్వయంప్రతిపత్తికి భంగం ...

భారత రాజ్యాంగంలో ఎన్నికల వ్యవస్థకు ఉండే స్వతంత్ర ప్రతిపత్తి గురించి ఆర్టికల్ 324 తెలుపుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా స్వతంత్రంగా పనిచేసే అతికొద్ది సంస్థల్లో భారత ఎన్నికల వ్యవస్థ ప్రధానమైనది. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకై ఓటర్లకు సంబంధించిన ఓటరు జాబితాను తయారు చేసేది, వివిధ రాజకీయ పార్టీలకి గుర్తింపును, రాజకీయ పార్టీలకి చిహ్నాలను కేటాయించేది కేంద్ర ఎన్నికల సంఘం. కాబట్టి ఐదు సంవత్సరాలకు ఒకసారి నూతనంగా ఏర్పాటు అయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వ్యవస్థపై పెత్తనం చెలాయించి వివిధ రాజకీయ పార్టీలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరించేలా వేటికి కూడా హక్కు ఎన్నికల వ్యవస్థపై ఉండదు. భారతదేశం అంటే స్వేచ్ఛ, సమానత్వ, సోదరభావ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగ దేశంగా ఉండడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ద్వారా అంబేద్కర్ ఎన్నికల వ్యవస్థకు చాలా పటిష్టమైన భద్రతను ఇస్తూ స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. అందుకే కేంద్ర, రాష్ట్రాలల్లో ఎంతటి బలమైన ప్రజాబలం ఉన్న నాయకులు ఉన్నప్పటికీ ఎన్నికల వ్యవస్థను, వాటిని నడిపే అధికారులను ఆయా పార్టీలకి, ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించడానికి సాధ్యం లేదు. భారత రాజ్యాంగం రూపం లో ఎన్నికల వ్యవస్థకి అత్యున్నతమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉన్నది. ఇది భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని చెప్పడానికి నిదర్శనం.కానీ గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వంలో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డిఎ ప్రభుత్వ హయాంలో కేంద్ర ఎన్నికల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనేక సందర్భాల్లో అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకులు బలమైన ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపిస్తూ హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల వ్యవసను తమకి అనుకూలంగా మలుచుకొని హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆధారాలతో సహా నిరూపించారు. అందులో భాగంగానే తాజాగా ఢిల్లీలో ప్రొజెక్టర్‌లో ఫోటో, వీడియోలు వేసి ఎన్నికల వ్యవస్థ లోపాలను వివరిస్తూ దాదాపు 25 లక్షల నకిలీ ఓట్లు హర్యానాలో ఉన్నాయని చెప్తున్నారు. అందువల్లనే హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. అందుకు బలమైన ఆధారాలు చూపిస్తూ బ్రెజిల్ దేశానికి చెందిన మోడల్ పేరుపై వివిధ పేర్లతో హర్యానాలో 22 చోట్ల ఓటు హక్కు ఉండడం రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోర్ విధానానికి బిజెపి పాల్పడుతున్నదని నమ్మక తప్పని పరిస్థితి నెలకొన్నది. అంతేకాదు బ్రెజిల్ మోడల్ కూడా రాహుల్ గాంధీ చూయించిన ఆధారాలకు స్పందించి అవి తాను గతం లోని మోడల్ ఫోటోలు అని, ప్రస్తుతం భారతదేశంలో తాను వైరల్ అవ్వడం, ఓటు హక్కు కూడా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది మన దేశంలోని ఎన్నికల వ్యవస్థలోని లోపాలకు నిదర్శనం కాదా, విదేశీయుల ముందు అత్యున్నత విలువలతో కూడిన భారత రాజ్యాంగాన్ని అవమానపరచడం కదా! మరి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల సంఘం తప్పులేనప్పుడు కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి అనుకూలంగా ఎన్నికల సంఘం వ్యవహరించనప్పుడు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల వ్యవస్థపై తప్పుడు ఆరోపణ చేస్తూ, ఎన్నికల వ్యవస్థనే అభాసుపాలు చేస్తున్నారని ఎన్నికల కమిషన్ ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు? కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రతిపత్తిని కాపాడుకోలేకపోతున్నదంటే కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నదా! అనే విషయాన్ని మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం నమ్మక తప్పడం లేదు! అంతిమంగా ఇలాంటి అనేక సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు నైతిక విలువలతో వ్యవహరించి 140 కోట్ల మంది భారతీయులకి వాస్తవాలతో కూడిన సమాధానం చెప్తూ, భారత సార్వభౌమాధికారాన్ని, భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఉండే స్వతంత్ర ప్రతిపత్తిని రక్షించి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనే విషయాన్ని లోతుగా ఆలోచిస్తూ పార్టీలకతీతంగా, కుల, మతాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా మేధావులు, విద్యావంతులు, సామాన్య ప్రజలు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.ఎగ్జిట్ పోల్స్‌లో అధికారంలో ఉన్న ఎన్డిఎ కూటమియే మళ్లీ అధికార పగ్గాలు చేపట్టే అవకాశం బాగా ఉందని అంచనాలు వెలువడడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించడం లేదు. అసెంబ్లీ మొత్తం స్థానాలు 243 లో ఎన్డిఎ కూటమికి మ్యాజిక్ ఫిగర్ 122 మించి 130 నుంచి 150 వరకు స్థానాలు కైవసం అవుతాయని, విపక్ష ఇండియా కూటమికి 108 మించి స్థానాలు రావని ఎగ్జిట్ పోల్స్ ముందస్తు అంచనాలు వెలువరించడంతో ఎన్డిఎ సంకీర్ణ ప్రభుత్వం ఆశల పల్లకీలో ఊరేగుతోంది. మొదటి దశ పోలింగ్ 65.09 శాతం నమోదు కాగా, తుది దశ పోలింగ్ అంతకన్నా ఎక్కువగా రికార్డు స్థాయిలో 68.79 శాతం నమోదు కావడం విశేషం. 1951 తరువాత ఈ రాష్ట్రంలో ఇంతవరకూ ఇంత అధికంగా పోలింగ్ నమోదు కాలేదు. మలి విడత పోలింగ్‌పై సోమవారం ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన ఉగ్రవాదుల ఆత్మాహుతి కారు బాంబు దాడి ప్రభావం కూడా కనిపించింది. 20 జిల్లాల్లోని 122 స్థానాల్లో ముస్లిం ఆధిపత్యం కలిగినవి, నక్సల్ ప్రభావితమైనవి ఉన్నప్పటికీ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. దేశంలోని ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ పెద్ద రాష్ట్రాలు. ఈ మూడు రాష్ట్రాల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేశం మొత్తం మీద ఎంతో ఉత్కంఠ కలుగుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంటాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు గత సంవత్సరం జరగ్గా, ఉత్తరప్రదేశ్ ఎన్నికలు 2027లో జరగనున్నాయి. ఇక మిగతా రాష్ట్రాల పరిస్థితి వేరు. బీహార్ తరువాత తమిళనాడు అత్యంత జనాభా కలిగిన ఆరో రాష్ట్రంగా ఉన్నప్పటికీ, విజేతలెవరో ముందుగా ఒక కొలిక్కి అంచనా వేయడం కష్టం. తమిళనాడు రాజకీయాలకు జాతీయ స్థాయి రాజకీయాలతో సంబంధం ఉండదు. 2024 నవంబరులో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే శివసేన, ఎన్‌సిపి చీలికలు ఎన్నికల్లో విపరీత ప్రభావాన్ని చూపించాయి. బీహార్‌లో అలా కాదు. పక్కా జాతీయ స్థాయి అంశాలతో ముడిపడి ఉంది. కులం, మతం, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగం, శాంతిభద్రతలు, సంక్షేమ పథకాల అమలు ఇవన్నీ కీలకపాత్ర వహిస్తుంటాయి. కుల మత స్త్రీ, పురుష లింగ ఆధారిత సమాజాలు చాలా ఉన్నాయి. ఈ సవాళ్లన్నిటినీ మిగతా రాష్ట్రాల మాదిరిగా రాజకీయ పార్టీలు ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల బీహార్‌లో ఏం జరిగినా అది బిజెపి జెడి(యు) కూటమిపై జాతీయస్థాయిలో ప్రభావాన్ని చూపిస్తుందని గతంలో నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే డేటా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒకవేళ ఎంజిబి విజయం అధికారంలోకి వస్తే జాతీయ స్థాయి రాజకీయాలపై ప్రభావం చూపిస్తుంది. బీహార్ లో తాము ఏం సాధించిందో అదే ప్రామాణిక నమూనాను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి విపక్ష కూటమి ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో అందరి కళ్లూ నవంబర్ 14న వెలువడనున్న ఫలితాల కోసం నిరీక్షిస్తున్నాయి.

# జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

**అడహక్ కమిటీ కన్వీనర్ గా రాంచందర్**

**అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండస్థలాలపై సర్కారుకు వినతులు**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం సీనియర్ జర్నలిస్ట్స్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్ కన్వీనర్ గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, కొప్పు నిరంజన్, బి. దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్తాకార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. మామిడి సోమయ్య, బండి విజయ్కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. ఏకపక్షంగా సోమయ్య వేసిన జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్టు విస్తృత కార్యవర్గం ప్రకటించింది.



# వైసీపీని కార్నర్ చేస్తున్న జనసేనాని



విజయవాడ, నవంబర్ 13, ఏపీలో ఆ మూడు పార్టీలు కలవడానికి..పవర్‌లోకి రావడానికి..కూటమి లాంగ్ లీవ్ స్లోగన్ బలంగా వినపడానికి ఆయనే కారణం. జనం మెచ్చిన నేతగా..హైందవ సేనానిగా..మీరా మీరా మీసం తెప్పే భగత్‌సింగ్‌లాగా..ఏపీ పాలిటిక్స్‌లో నిత్యం ఓ వెలుగు వెలుగుతున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన ఏం మాట్లాడిన..ఏ అంశం మీద రియాక్ట్ అయిన చర్చనీయాంశమే. లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్‌పై పవన్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.శ్రీవారి లడ్డూ కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి సంబంధించిందన్న పవన్..దర్యాప్తులో బయటపడుతున్న అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ అనేది హిందూ సమాజాన్నిగ్రాఖ్భంతికి గురి చేస్తుందని..సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే అంటూ మరోసారి వాయిస్ రేజ్ చేశారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని..అది ఒక భక్తి భావన, ఆధ్యాత్మిక భావోద్వేగం అంటూ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. లడ్డూ కానీ తిరుమల పవిత్రతను కానీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పవన్.తిరుమల లడ్డూ ఇష్యూపై దర్యాప్తు స్పీడప్ అయింది. కీలక వ్యక్తుల దర్యాప్తు వేళ..పవన్ ట్వీట్ చేయడం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. అయితే తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్ అందరి వేళ్లు..అప్పటి ప్రభుత్వంపై, గత టీడీపీ పాలకులవైపే చూపిస్తున్నాయి. ఓవైపు సిట్ టీమ్ దర్యాప్తు డిటేయిల్స్..న్యూస్ హెడ్‌లైన్‌గా మారగా..వైసీసీ కార్నర్ అవుతోంది. ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విచారణకు హాజరవగా..టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నుంచి పిలుపురావడం కలకలం రేపుతోంది.సేమ్‌టైమ్ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి వాంగ్మూలం ఇచ్చారన్న ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో పవన్ రియాక్ట్ అవడం అంటే..గత ప్రభుత్వంపై మరోసారి అటాక్‌కు దిగినట్లేనన్న టాక్ వినిపిస్తోంది. హిందుత్వ ఎజెండాతోనే పవన్ ట్వీట్ చేసినా..అది పూర్తిగా వైసీపీ తీరును ఎండగట్టేలా..హిందువుల మనసు గెలుచుకునేలా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఇప్పటికే వరుస కేసులు, నేతల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేటెస్ట్‌గా నకిలీ లిక్కర్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. ఇక తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. అయితే ఈసారి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారు కూటమి నేతలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డిని గట్టిగానే టార్గెట్ చేశారన్న ప్రచారం సాగుతోంది.చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూముల ఫొటోలను తీసినట్లు మొన్న క్యాబినెట్ భేటీలో చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డి లెక్కలన్నీ తీస్తున్నామని కూడా పవన్ అన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ఎవరిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేయరు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డిని నిన్ను వదలా అంటున్నారు.నిజానికి పెద్దిరెడ్డి, చంద్రబాబుకు మధ్య ఏళ్ల నాటి వైరం ఉందంటారు. కానీ సీబీఎన్ రాజకీయ ప్రత్యర్థిపై పవన్ ఫోకస్ పెట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో పిఠాపురంలో పవన్‌ను ఓడించేందుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ..ఎస్పెషల్‌గా ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కూడా పవన్ మిథున్‌రెడ్డి పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత పవన్ గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఏరి కోరి అటవీ శాఖను తీసుకున్నారు పవన్. పెద్దిరెడ్డి లెక్క తేల్చడానికి పవన్ అటవీశాఖను తీసుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆ ప్రచారానికి తగ్గట్టుగా ఇప్పుడు దూకుడు కనిపిస్తోంది. ఇలా ఆల్ రౌండర్‌గా టీమ్ కూటమిని ఎప్పుడూ లైమ్‌లైట్‌లో ఉంచుతున్నారు సేనాని. ఆయన దూకుడు..అంతకు మించి వ్యూహం..కూటమికి ఇంకెంత అడ్వాంటేజ్‌గా మారుతుందో చూడాలి మరి.

# కాపులప్పాడులో ఐటీ క్యాంపస్

విశాఖపట్టణం, నవంబర్ 13, విశాఖపట్నంలోని కాపులుప్పాడలో మరో అత్యాధునిక ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. క్వార్బ్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ ఈ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ సుమారు రూ. 115 కోట్లు పెట్టుబడి రానుంది. ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 2 వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కొత్త క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఓఎ), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక విభాగాలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం ఈ సంస్థకు ఎకరం రూ. కోటి చొప్పున, మొత్తం 4 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్వార్బ్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.విశాఖలో 1.35 లక్షల కోట్లతో గూగుల్ కు చెందిన అనుబంధ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్వార్బ్జ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు.

తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# విడుదల రజనీకి వరుస కష్టాలు

గుంటూరు, నవంబర్ 14, విడదల రజిని.. వైసీపీ హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ఆమె. అప్పట్లో ఓ రేంజ్‌లో హవా నడిపించారు. చిలకలూరిపేటలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన తర్వాత సీనియర్లను కాదని మంత్రి అయిన ఈ మహిళా నేత..2024లో మరొక నియోజకవర్గం పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు.ఆ తర్వాత తిరిగి సొంత నియోజకవర్గం చిలకలూరిపేటకు వచ్చారు. అప్పటి నుంచి ఆమెకు అన్నీ సవాళ్లే ఎదురవుతున్నాయి. ఓవైపు రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులను ఫేస్ చేస్తున్న ఆమె.. మరోవైపు కేసులు, అవినీతి ఆరోపణలు ..ఒక దాని తర్వాత మరోక ఇష్యూతో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. సేమ్‌టైమ్ మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఆమె ఫ్యామిలీ మెంబర్స్,తనపై ఏలపై కూడా అలిగేషన్స్ ఎక్కువయ్యాయి.విడదల రజిని గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిన తర్వాత సొంత ఇంటిలో కుంపట్లు మొదలయ్యాయి. రజని మరిది గోపి, పీఏ రామకృష్ణ మీద అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చిలకలూరిపేటను గోపి చూసుకుంటాడు అనే ప్రచారం జరిగింది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు నేపథ్యంలో కుంటుబం రెండుగా విడిపోయిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఫ్యామిలీలో విభేదాలు, అవినీతి ఆరోపణలు, కేసుల సంగతి అలా ఉంటే..రాజకీయంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు విడదల రజిని. మొన్నటి వరకు వైసీపీలో ఉన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరిపోయారు. అటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వర్గం..ఇటు మర్రి వర్గం..మరోవైపు పుల్లారావు ఇలా మూడు దిక్కుల నుంచి విడదలను పొలిటికల్‌గా కార్నర్ చేస్తున్నారట. అయితే చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలంటే ఆ ముగ్గుర్ని తట్టుకొని నిలబడే నేతేవరు లేరట. అందుకే విడదల రజినినే కంటిన్యూ అవుతున్నారని అంటున్నారు.చిలకలూరిపేట అంటేనే కమ్మ సామాజిక వర్గం ఎక్కువ ఉండే సెగ్మెంట్. అలాంటి నియోజకవర్గంలో బీసీ మహిళా పోటీ చేసి గెలిచింది. కానీ సామాజిక వర్గాల పరంగా అక్కడా ఇప్పటికే చుక్కెదురే అవుతుంది. 2019 ఎన్నికల్లో తనని ఓడించేందుకు ప్రయత్నాలు జరిగాయని, మర్రి రాజశేఖర్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఓడించేందుకు ప్రయత్నం చేశారని గతంలోనే జగన్‌కు చెప్పుకున్నారు విడదల. ఇప్పుడా ఇద్దరు నేతలు టీడీపీలో ఉన్నారు.అయితే చిలకలూరిపేట ఇంచార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి విడదల రజినిని రేపల్లెకు మారుస్తారనే ప్రచారం జరుగుతోంది. పేటలో రజినిపై క్యాడర్‌లో అసంతృప్తి ఎక్కువగా ఉందని అంటున్నారు. వరుస ఇష్యూస్ నేపథ్యంలో రజినిని చిలకలూరిపేట నుంచి..రేపల్లెకు మారుస్తారంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం రేపల్లె ఇంచార్జ్‌గా ఈవూరి గణేష్ ఉన్నారు. సీనియర్ నేత మోపిదేవి వెంకటరమణను కాదని గణేష్‌కు టికెట్ ఇస్తే, ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆయన పార్టీని పెద్దగా పట్టించుకోవడం లేదట.దీంతో రజినిని రేపల్లెకు మార్చి చిలకలూరిపేటకు కొత్తవారిని తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. పొన్నూరులో కూడా ప్రస్తుతం సరైన ఇంచార్జ్ లేరన్న వాదన వినిపిస్తోంది. దీంతో రజినిని అక్కడికి మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇంచార్జ్‌ను మార్చాలని కొంతమంది వైసీపీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారట. దీంతో రజినిని మార్చి మరొక నియోజకవర్గంకు పంపుతారా లేక చిలకలూరిపేటకే పరిమితం చేస్తారా అనేది వేచి చూడాలి.

# ఏపీలోనూ ఢిల్లీ ఉగ్రలింక్ లు

విజయవాడ, నవంబర్ 14, ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వివరాలతో పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద సానుభూతిపరులను పట్టుకుంటోంది. బుధవారం ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ విస్తృత సోదాలు చేపట్టింది. గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉగ్ర మూలాలు, రాడికలైజేషన్ నెట్‌వర్క్‌లపై అనుమానంతో అధికారులు దాడులు చేశారు. 5 మందిని డిటేన్ చేసి, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, రాడికల్ మెటీరియల్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఏపీలో –కొరసాన్ మూలాలు బయటపడ్డాయి. ఢిల్లీ పేలుడుకు ఏపీ లింక్ ఉందా అనే అనుమానంతో జాతీయ దర్యాప్తు సంస్థ ఆదిశగా విచారణ చేస్తోంది. రాష్ట్ర పోలీస్, యాలతో కలిసి ఈ ఆపరేషన్ జరుగుతోందిఢిల్లీ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన స్పెషల్ టీమ్‌లు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఏపీలోని మూడు కీలక ప్రాంతాల్లో సోదాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. గుంటూరులో అహ్మద్ అలీ అనే యువకుడి ఇంటిపై దాడి చేసి, ఏూఏూ ప్రచార మెటీరియల్, టెలిగ్రామ్ చాట్ లాగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అతన్ని డిటేన్ చేసి, విచారణ చేస్తున్నారు. గతంలో ఈ యువకుడు రాడికలైజేషన్ గ్రూపుల్లో చాట్‌లు చేసినట్టు తేలింది. విజయనగరం మదరసాలో మూలాలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ ఆధారంతో జాతీయ దర్యాప్తు సంస్థటీమ్ సోదాలు చేసింది. ముగ్గుర్ని డిటేన్ చేశారు. విశాఖపట్నం మధురవాడ, మునసవాడలో రెండు ఇళ్లలో దాడులు చేశారు. ఇద్దరు బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరు రాడికలైజ్డ్ యువకులను రిక్రూట్ చేసి, ఢిల్లీ పేలుడుకు లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్టు అనుమానం. గత నెలలో ఏపీలోని విజయనగరంలో కాన్స్పిరసీ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఇక్కడ ఇద్దరు మౌల్వీలు ఆన్‌లైన్ రాడికలైజేషన్ చేసి, యువకులను రిక్రూట్ చేసినట్టు తేలింది. గుంటూరు, విశాఖలో కూడా మూలాలు బయటపడినందున విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్‌లు, యీ టీమ్‌లు విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య నగరాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కు "సస్పిషియస్ ఆబ్జెక్టులు కనిపిస్తే 100 డయల్ చేయండి" అని సూచించారు. రాడికలైజేషన్ గ్రూపులు, ఫండింగ్ సోర్సెస్‌పై ఎన్ఐఏ దృష్టి పెట్టింది.

# ఆత్మ పరిశీలనలో తప్పొప్పులు గుర్తించిన ప్రవీణ్ ప్రకాష్

విజయవాడ, నవంబర్ 14, మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాష్ జగన్ హయాంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు , మాజీ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌లకు పబ్లిక్‌గా క్షమాపణలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న ప్రవీణ్ ప్రకాష్, తన తప్పులను ఒప్పుకుంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశారు. 30 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం కలిగి ఉన్నాను. ఒక్క రూపాయి కూడా అవినీతి ద్వారా సంపాదించలేదు. ఎప్పుడూ చట్ట విరుద్ధంగా ఫైల్‌లలో నోటింగ్ చేయలేదు, అనుమతి ఇవ్వలేదు. నా జూనియర్లకు కూడా అలాంటి సూచనలు చేయలేదు అని అన్నారు. గత ఏడాది జూన్-జూలైలో విజయవాడలో ఉండగా సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్‌కు గురికావడంతో మానసికంగా కుంగిపోయానని, అది ఎఖీూ తీసుకోవడానికి కారణమైందని వెల్లడించారు. అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చిన తర్వాత ఏడాది పాటు ఆత్మపరిశీలన చేశానని, తన తప్పులను గుర్తించానని చెప్పారు.2000-2004 మధ్య గుంటూరు, విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల నుంచి ఎంతో ప్రేమ, ఆదరణ, హీరో వర్షిప్ లభించిందని ప్రవీణ్ ప్రకాష్ గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, కెనడాలలో కూడా గుంటూరు-విజయవాడ ప్రజలు నన్ను గుర్తుపట్టి ఆప్యాయంగా మాట్లాడేవారు. అది నాకు ఆక్సిజన్ లాంటిది, పని చేయడానికి ప్రేరణ అని అన్నారు. అయితే, సడెన్‌గా ఆ ఆదరణ ట్రోలింగ్‌గా మారడం తనలో మానసిక ఆందోళన కలిగించిందని, ఆత్మపరిశీలనలో సమాజం తనపై పెట్టుకున్న అంచనాలకు తగ్గట్టు వ్యవహరించలేకపోయానని గ్రహించానని చెప్పారు.ముఖ్యంగా 2020లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పుడు వచ్చిన ఒక ఫైల్ గురించి ప్రవీణ్ ప్రకాష్ వివరించారు. డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన ఆ ఫైల్‌లో అడిషనల్ ఏబీ వెంకటేశ్వరరావు (1989 బ్యాచ్ ఎఖూ)పై డిసిప్లినరీ యాక్షన్ సిఫార్సు చేసిన అంశానికి సంబంధఇంచినది. "చార్జెస్ ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా కనిపించాయి. కానీ ప్రాక్టీస్‌లో అలాంటివి ఆమోదయోగ్యమే. ఉదాహరణకు, గవర్నమెంట్ వాహనాన్ని ప్రైవేట్ పనికి ఉపయోగించినప్పుడు చెల్లింపు చేయాలని రూల్ ఉంది. కానీ 30 ఏళ్ల కెరీర్‌లో ఎవరూ అలా చేయరు, అది సాధారణమే" అని వివరించారు.అయితే, ఆ ఫైల్‌ను చట్టపరమైన దృక్కోణం నుంచి మాత్రమే పరిశీలించి, యాక్షన్ సిఫార్సు చేశానని, ఇప్పుడు అది తప్పని గ్రహించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. "ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న నాకు సమాజం ఎక్స్‌పెక్టేషన్ ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తో ఫైల్‌లు పరిశీలించాలి. రోల్ రివర్సల్ టెస్ట్ అప్లై చేస్తే ? ఆ చార్జెస్ నాపై ఉంటే న్యాయమా? ? అని ఆలోచిస్తే, ఆ ప్రతిపాదనను తిరస్కరించాల్సింది" అని చెప్పారు. ఇలాంటి పరిస్థితే జాస్తి కృష్ణకిషోర్ కేసులో కూడా జరిగిందని, ఆ ఇద్దరికీ తన నిర్ణయాల వల్ల మానసిక, సామాజిక బాధలు కలిగాయని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. "ఏబీ వెంకటేశ్వరరావు , కృష్ణకిషోర్ లకు ఫోన్ చేసి సారీ చెప్పాను. కానీ మనిషి సామాజిక జీవి కాబట్టి, పబ్లిక్‌గా కూడా క్షమాపణలు చెబుతున్నాను. మీరు మీ మనసులో నన్ను క్షమించండి" అని భావోద్వేగంగా అన్నారు. ఢిల్లీలోని స్నేహితులు ఈ అపాలజీపై ప్రశ్నించగా, "ఇది నా స్వార్థపరమైన చర్య కాదు. వారి బాధలను తిరిగి తీసుకురాలేను, కానీ నా మనసు శుభ్రం చేసుకోవాలి. భవిష్యత్తులో నా కెరీర్ 2.0లో ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తోనే నిర్ణయాలు తీసుకుంటాను" అని సమాధానమిచ్చారు.

# బుట్టా రేణుకాకు కష్టకాలమేనా

కర్నూలు, నవంబర్ 13, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుకను ఎమ్మిగనూరు ఇన్ ఛార్జి నుంచి తప్పించి వైసీపీ నాయకత్వం పెద్ద తప్పు చేసిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అక్కడ ఆమెను కొనసాగించకుండా కర్నూలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా నియమించడంతో బుట్టా రేణుక సామాజికవర్గం ఫ్యాన్ పార్టీకి రివర్స్ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. 2014లో వైసీపీ నుంచి బుట్టా రేణుక కర్నూలు పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. అయితే అప్పట్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో ఆమె పార్టీ మారారు. టీడీపీలోకి వెళ్లినా ఆమెకు సరైన ప్రాధాన్యత లభించకపోవడంతో తిరిగి వైసీపీ చెంతకు చేరారు. మొన్నటి ఎన్నికల్లో బుట్టా రేణుకకు ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను జగన్ ఇచ్చారు.అయితే మొన్నటి కూటమి గాలిలో బుట్టా రేణుక కూడా ఓటమి పాలయ్యారు. అయితే ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లాలో ఎక్కువగా బుట్టా రేణుక సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఎమ్మిగనూరు నుంచి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని బుట్టా రేణుక అక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీకి అనుకూలంగా మారుతుందని, అన్నీ అనుకున్నట్లు జరిగితే తాను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కావచ్చని బుట్టా రేణుక నిన్న మొన్నటి వరకూ భావించారు. కానీ ఒక్కసారిగా పార్టీ నాయకత్వం ఆమెను అక్కడి నుంచి తప్పించి కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించడంతో ఆమె నిరాశకు గురయ్యారు. ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి వర్గానికి, బుట్టా రేణుకకు మధ్య గ్యాప్ పెరగడంతోనే వైసీపీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ సామాజికవర్గం కోణంలో అది పార్టీకి ఇబ్బంది తెచ్చిపెడుతుందని భావిస్తున్నారు. ఎమ్మిగనూరు వైసీపీ ఇన్ ఛార్జిగా చెన్నకేశరెడ్డి కుమారుడు రాజీవ్ రెడ్డిని నియమించడం పట్ల కూడా రేణుక వర్గంలో అసంతృప్తి తలెత్తిందంటున్నారు. ఇద్దరినీ చెరోచోటికి పంపామని, అంతా సెట్ అయినట్లేనని పార్టీ నాయకత్వం భావిస్తున్నా భవిష్యత్ లో మాత్రం రాజకీయంగా ఇబ్బందులేనన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మరి వైసీపీ నాయకత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం కర్నూలు జిల్లాపై కూడా పడే అవకాశం లేకపోలేదంటున్నారు. బీసీలకు అన్యాయం జరిగిందన్న భావన వ్యక్తమవుతుంది. బుట్టారేణుక ప్రస్తుతం సైలెంట్ గా ఉన్నప్పటికీ ఎన్నికల నాటికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# రిటైర్మెంట్ కుగంటా ప్రిపేర్

విశాఖపట్టణం, నవంబర్ 13, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం కనిపించడం లేదు. ఆయన తన కుమారుడికి తన రాజకీయ వారసత్వాన్ని అప్పగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అనేక పార్టీలు మారినా, అనేక నియోజకవర్గాలు మారినా గంటా శ్రీనివాసరావుకు ఎప్పుడూ ఎదురుదెబ్బ తగలలేదు. కానీ ఈసారి మాత్రం ఆయన ఊహించిన విధంగా రాజకీయం సాగడం లేదు. తాను గెలిచి మంత్రిని కావాలనుకున్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. అంతేకాకుండా విశాఖ జిల్లా నుంచి వంగలపూడికి అనితకు ఇవ్వడంతో గంటా శ్రీనివాసరావుకు ఇక తాను రాజకీయాల్లో కొనసాగడం అనవసరమన్న భావన ఆయన అనుచరుల వద్ద వ్యక్తం చేస్తున్నట్లు కనపడుతుంది. తిరిగి కూటమితోనే... టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వచ్చే ఎన్నికల్లోనూ పోటీకి దిగుతుంది. మరొకసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ఈ కాంబినేషన్ లో తనకు మంత్రి పదవి దక్కే అవకాశం లేదన్న నిర్ణయానికి గంటా శ్రీనివాసరావు వచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే మొన్నటి ఎన్నికల్లోనే గంటా శ్రీనివాసరావుకు తొలి జాబితాలో టిక్కెట్ దక్కలేదు. చీపురుపల్లికి వెళ్లాలని కూడా నాయకత్వం సూచించింది. అయితే గంటా శ్రీనివాసరావు పట్టుబట్టి మరీ భీమిలీ సీటును తెచ్చుకున్నారు. గెలిచిన తర్వాత మాత్రం ఆయన సంతోషంగా లేరన్నది వాస్తవం. ఒక వైపు కాపులు ఎక్కువగా చంద్రబాబు మంత్రివర్గంలో ఉండటం, తన వియ్యంకుడు నారాయణ మంత్రిగా ఉండటంతో ఆయనకు కలసి రాలేదన్నది వాస్తవం. దీంతో ఈసారి పోటీ చేసినా మంత్రి పదవి తనకు జిల్లా కోటాలోనూ, సామాజికవర్గం కోటాలోనూ తనకు మంత్రి పదవి దక్కదని ఆయన అంచనా వేసుకుంటున్నారు. ఇక పార్టీలు మారి కూడా ప్రయోజనం లేదని, అందుకే కూటమిలోనే తమ కుటుంబం ఉంటూ తన కుమారుడిని రాజకీయంగా అందిపుచ్చుకునేలా చేయాలని గంటా శ్రీనివాసరావు నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అదీ గంటా శ్రీనివాసరావు తన కుమారుడిని భీమలి నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలని భావిస్తున్నారని, ఇప్పటికే ఈ మేరకు పార్టీలోని ముఖ్య నేతలకు, తన ప్రధాన అనుచరులకు సంకేతాలు ఇచ్చారని అంటున్నారు. గంటా శ్రీనివాసరావు ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పి వ్యాపారాలను చూసుకోవడమో.. లేక విశ్రాంతి తీసుకోవడమో చేయాలని భావిస్తున్నారు

# విశాఖ సమిట్ కు అంతా రెడీ

విశాఖపట్టణం, నవంబర్ 13,సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి నేరుగా విశాఖ చేరుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించే 30వ సి.ఐ.ఐ పార్ట్నర్‌షిప్ సమ్మిట్ సన్నాహకాలపై అధికారులు, మంత్రులతో సమీక్షిస్తారు. భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కళ్యాణితో సమావేశం అవుతారు. 4 రోజుల పాటు వరుసగా వన్ టు వన్ భేటీలు, సమావేశాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో విశాఖ నుంచి పాల్గొననున్నారు. భాగస్వామ్య సదస్సుకు తరలివస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో గురువారం వరుసగా సమావేశం అవుతారు. నోవాటెల్ హోటల్ లో ఉదయం 'ఇండియా?యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం'లో పాల్గొనన్నారు. పార్ట్నర్స్ ఇన్ ప్రోగ్రెస్' ? సస్టైనబుల్ గ్రోత్‌పై ప్రారంభ సెషన్ లో మాట్లాడతారు. తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు ఉంటాయి. వైజాగ్ ఎకనామిక్ రీజియన్ పై జరిగే కార్యక్రమానికి, సి.ఐ.ఐ నేషనల్ కౌన్సిల్ నిర్వహించే ప్రత్యేక సమావేశానికి హాజరవుతారు. నవంబర్ 14న సిఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభం అవుతుంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరవుతున్నారు. మొదటగా ఏపీ పెవిలియన్‌కు ప్రారంభోత్సవం ఉంటుంది. ఏఐ ఫర్ వికసిత్ భారత్ సెషన్‌లో సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రసంగం చేస్తారు. సదస్సు నుంచే ఏపిలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీల ప్రారంభమవుతాయి. సింగపూర్ కు నేరుగా విమాన సర్వీసులపై ఒప్పందం, ఏపీ రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం ముఖ్య ప్రసంగం ఉంటుంది. అలాగే విశాఖలో లులూ మాల్‌కు శంకుస్థాపన జరుగుతుంది.

వి. బ్రహెయిన్, న్యూజిలాండ్, జపాన్, కెనడా, మెక్సికో ప్రతినిధులతో సీఎం సమావేశం అవుతారు. 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ', 'సస్టైనబుల్ సిటీస్', 'ఆంధ్ర టూరిజం విజన్' సెషన్లు జరుగుతాయి. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన 'ఏఐ అండ్ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్'పై ముఖ్య చర్చ కూడా ఉంటుంది. 'ఇన్వెస్టింగ్ ఫ్రమ్ అబ్రాడ్ : ఎన్ఆర్టీస్ ఫర్ వికసిత్ భారత్' పై సీఎం సమీక్ష చేస్తారు. సదస్సులో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా బ్రీఫింగ్ ఉంటుంది. మొత్తంగా సదస్సులో 100కి పైగా అంతర్జాతీయ ప్రతినిధులతో సమావేశాలు, 30కి పైగా ఒప్పందాలపై సంతకాలు జరుగుతాయి. అలాగే ఏఐ, స్పేస్, గ్రీన్ హైడ్రోజన్, టూరిజం, ఎంఎస్ఎంఈ, ఫైనాన్స్ రంగాలపై కీలక చర్చలతో పాటు ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడంతో పాటు, భారీఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సదస్సు నిర్వహిస్తారు. విశాఖ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా యంత్రాంగాన్ని సన్నద్ధం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడుల కు సంబంధించి ఒప్పందాలు జరిగేలా ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేశారు. మ్మిట్ ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే దేశ విదేశాల్లో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తూ రోడ్ షోలు, పర్యటనలు చేశారు.

# ఆపరేషన్ సింధూర్ 2.0 షురూ...

న్యూఢిల్లీ, నవంబర్ 13, (న్యూస్ పల్స్) ఢిల్లీలోని ఎర్రకోట వద్ద గత సోమవారం ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 12 మంది భారతీయులు చనిపోయారు. 20 మందికి పైగా గాయపడ్డారు. వీరంతా కూడా ఢిల్లీలో చికిత్స పొందుతున్నారు. వారందరినీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరామర్శించారు.. భూటాన్ పర్యటన నుంచి స్వదేశానికి వచ్చిన ఆయన నేరుగా బాంబు పేలుడు క్షతగాత్రులను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన ఉగ్రవాదులకు గట్టి హెచ్చరికలు పంపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ దారుణానికి పాల్పడిన వారికి కఠిన శిక్ష తప్పదని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ మాటలు మాట్లాడిన వెంటనే జమ్ము కాశ్మీర్ లో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఇండియన్ ఆర్మీ జమ్ము కాశ్మీర్లోని సుమారు 300 ప్రాంతాలలో సెర్చ్ ఆపరేషన్లు మొదలుపెట్టింది. అంతేకాదు జమాత్ ఈ ఇస్లామి అనే ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తుల గృహాలలో తనిఖీలు చేసిన ఆర్మీ అధికారులు.. ఉగ్రవాదులకు సంబంధించిన కీలక సమాచారాన్ని.. ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వారందరిని కూడా అధికారులు విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విచారణలో ఉగ్రవాదులకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఆర్మీ అధికారులు సేకరించినట్టు తెలుస్తోంది. ఆ వ్యక్తుల బ్యాంకు ఖాతాలు.. వాడుతున్న ఫోన్ నెంబర్లు.. ఎవరెవరితో మాట్లాడుతున్నారు.. అనే విషయాలను ఆర్మీ అధికారులు సేకరించారని తెలుస్తోంది.ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇండియన్ ఆర్మీ ఇలానే చేసింది.. అత్యంత ఖచ్చితమైన ఆధారాలతో ఆపరేషన్ చేసింది. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసింది.. కేవలం ఉగ్రవాదులు మాత్రమే నష్టపోయే విధంగా కూల్చివేతలు చేపట్టింది. దీంతో పాకిస్తాన్లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థలు తీవ్రంగా నష్టపోయాయి. ఇప్పుడు కూడా భారత ఆర్మీ అప్పటి మాదిరిగానే దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ 2.0 మొదలైందని.. ఉగ్రవాద దేశంపై దాడి షురూ అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.భూటాన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదులకు సూటిగా.. స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఆయన స్వదేశానికి రాగానే పరిస్థితి మారిపోయింది. ఇండియన్ ఆర్మీ జమ్మూ కాశ్మీర్ మొత్తాన్ని జల్లెడ పడుతోంది. అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నించి వదిలేస్తోంది. అంతేకాదు సున్నితమైన ప్రాంతాలలో నిఘా ను మరింత పటిష్టం చేసింది.

# వికారాబాద్లో విద్యార్థికి విద్యుత్ షాక్

## పరిస్థితి విషమం



వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘోర ప్రమాదం జరిగింది. పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని ఎలాంటి రక్షణ కంచ లేకుండా ఏర్పాటు చేసిన 33 కె.వి ట్రాన్స్ఫార్మర్ కారణంగా మూడవ తరగతి విద్యార్థి వంశీ తీవ్రంగా గాయపడ్డాడు.

సమాచారం ప్రకారం, మధ్యాహ్న భోజన విరామ సమయంలో వంశీ పాఠశాల బయటకు వెళ్లినప్పుడు ట్రాన్స్ఫార్మర్ వైర్లను తాకడంతో విద్యుత్ షాక్ తగిలి చేతులు, కాళ్లు కాలిపోయాయి. తలకు గాయాలు కావడంతో పాటు ముక్కు నుండి రక్తం కారింది. వెంటనే స్పందించిన పాఠశాల సిబ్బంది, స్థానికులు గాయపడిన విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చిన్నపిల్లలకు అవసరమైన వైద్య సదుపాయాలు, డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో జిల్లా, మండల అధికారులతో సంప్రదించి విద్యార్థిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి ఈశాకు తరలించారు.

ప్రస్తుతం వంశీ పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పాఠశాల వద్ద నిర్లక్ష్యంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్పై తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుని విద్యార్థికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైట్ టెర్రర్ తీగలాగితే..

న్యూఢిల్లీ, నవంబర్ 13, (న్యూస్ పల్స్) : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీప మెట్రో స్టేషన్ సమీపంలో నవంబర్ 10, 2025న భారీ పేలుడు జరిగింది. మొదట సాధారణ యాంత్రిక లోపమని భావించిన ఈ ఘటన, దర్యాప్తులో ఆత్మాహుతి బాంబు దాడిగా బయటపడింది. ఈ ఘటనలో ప్రాధాన్యపాత్రధారి కశ్మీర్‌కు చెందిన ఉమర్ నబీ అని అధికారులు గుర్తించారు. ఇక ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఇందులో ఉగ్ర కుట్ర, ఆత్మాహుతి కోణం ఉన్నట్లు సమాచారం.ఫరీదాబాద్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్న ఉమర్ నబీ కొద్ది రోజులుగా భద్రతా సంస్థల పర్యవేక్షణలో ఉన్నాడు. అతని మిత్రులు పలువురు అదుపులోకి తీసుకోబడ్డారని తెలిసిన వెంటనే, అతడు లాల్‌ఖిల్లా స్టేషన్ వద్ద మూడు గంటలపాటు దాక్కున్నాడు. బయటకు వెళ్లే సమయంలో సడలింపు లేకుండా నడిచిన పేలుడు అతడిని తునాతునకలు చేసింది. ఈ ఘటనతో అతను పనిచేసిన వలయం ఒక పెద్ద నెట్‌వర్క్‌గా బయటపడింది.ఇదిలా ఉంటే భారత సైన్యం కశ్మీర్‌లోని సెక్టార్ 56లో నిర్వహించిన సోదాల్లో పోలీసులు పెద్ద మొత్తంలో అమ్మోనియం నైట్రేట్, గన్స్, టైమర్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 2,900 కిలోల పేలుడు పదార్థం సేకరించడం ఘోర దాడులకు సంకేతమని అధికారులు వ్యాఖ్యానించారు. ఫ్యూయల్ ఆయిల్ కలిపితే దేశవ్యాప్తంగా విధ్వంసం సష్టించే స్థాయిలో ఈ తయారీ ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ తెలిపింది.ఎన్ఐఏ దర్యాప్తులో బయటపడిన విషయాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. కశ్మీర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆదిల్ అహ్మద్ రాథర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేస్తూ జైష్ ఏ మహ్మద్ కోసం ప్రచార కార్యకలాపాలు నిర్వహించేవాడు. అదుపులోకి తీసుకున్న తర్వాత అతడే ఈ కుట్రకు కీలకమైన డాక్టర్ ముజమిల్ షకీల్ పేరును బయటపెట్టాడు. తరువాత పుల్వామాకు చెందిన ఆ వ్యక్తిని కూడా పోలీసులు ట్రాక్ చేసి పట్టుకున్నారు. అతని నియంత్రణలో ఉన్న మహిళా విభాగం నాయకురాలు షాహీన్ షహీద్ కూడా అదుపులోకి వచ్చింది. ఆమెకు మార్గదర్శకురాలు పాకిస్తాన్ మహిళ సాదియా అజర్‌గా తెలిసింది, ఆమె మౌలానా మసూద్ అజర్ బంధువు కావడం దర్యాప్తుకు అంతర్జాతీయ కోణం ఇచ్చింది.ఫరీదాబాద్ నుంచి లక్నో, ఢిల్లీ వరకు ఈ నెట్‌వర్క్ విస్తరించి ఉండగా, వాళ్లకు సహకరించిన వ్యక్తి హాఫీజ్ మహ్మద్ అని గుర్తించారు. అతడు ఆయా డాక్టర్లకు నివాసం ఇచ్చిన వాడు.

మొత్తం 56 మంది ఈ కుట్రలో భాగస్వాములుగా గుర్తించబడి అరెస్టయ్యారు. కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు లేవని, వైద్యులు వరకు ఉగ్రవాద మార్గం వైపు మళ్లడం తీవ్ర ఆందోళనగా ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఇక ఉగ్ర కుట్ర ఆపరేషన్ దేశ భద్రతా సంస్థల సమన్వయంతో విజయవంతమైంది. డాక్టర్ ఆదిల్ అహ్మద్ రాథర్ కేసు దర్యాప్తుతో జైష్ నెట్‌వర్క్ ముళ్లను కనిపెట్టడం సాధ్యమైంది. అతని వద్ద లభించిన సమాచారం ఆధారంగా ఉమర్ నబీ పథకం భగ్నమైందని ఇంటలిజెన్స్ అధికారులు చెప్తున్నారు.

# ఉగ్రవాదులుగా మహిళలు!

## జైష్ మహమ్మద్ కుట్ర అదే..

న్యూఢిల్లీ, నవంబర్ 13, ఉగ్రవాదం.. ఈ ఉన్మాదమైన చర్యకు కేవలం మగవాళ్ళు మాత్రమే పాల్పడతారనే విషయం అందరికీ తెలుసు. ఉగ్రవాదులు కేవలం మగవాళ్ళు మాత్రమేనని.. వారు మాత్రమే అత్యంత కరుడుగట్టిన వ్యక్తిత్వంతో ఉంటారని.. సాటి మనుషులను అత్యంత దారుణంగా చంపేస్తారని అందరికీ తెలిసిందే. గతంలో జరిగిన సంఘటనలు.. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు కూడా వీటినే నిరూపించాయి. ఇప్పుడు ఉగ్రవాదంలోకి ఆడవాళు కూడా వస్తున్నారు. ముఖ్యంగా భారత్ అంటే తీవ్రస్థాయిలో మండిపడే జైష్ ఏ మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థ ఆడవాళ్లను ఉగ్రవాదులుగా మార్చుతోంది. వారిని వైట్ కాలర్ ఉగ్రవాదులుగా రూపొందించి మన దేశం మీదకి వదులుతోంది. ఢిల్లీ ఘటన తర్వాత.. మన దేశ పోలీసులు ఇద్దరు మహిళా టెర్రరిస్టులను అరెస్ట్ చేసిన తర్వాతగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.జై షే మహమ్మద్ సంస్థ భారత దేశంలో ఉగ్ర కార్యకలాపాలను మరింత విస్తరించడానికి మహిళలను రంగంలో విధించుతోంది. ఐసిస్, బోకో హారం, హమాస్, ఎల్టీటీఈ వంటి సంస్థలు ఆత్మాహుతి దాడులకు మహిళలను ఉపయోగిస్తాయి. లష్కర్ ఏ తోయిబా, జై ష్ ఏ మహమ్మద్ వంటి సంస్థలు మాత్రం మహిళలకు ఇటువంటి అవకాశాన్ని ఇవ్వవు. వారిని కేవలం పడక సుఖం కోసం మాత్రమే ఉపయోగించుకుంటాయి. కానీ ఈసారి జై ష్ ఏ మహమ్మద్ అనే సంస్థ మాత్రం తన మార్గాన్ని మార్చుకుంది.. ఈ సంస్థ అధినేత మసూద్ అజర్ సోదరుడు తల్హా విభిన్నంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. అతడి ఆదేశాల మేరకే యుద్ధ రంగంలోకి మహిళలను తీసుకోవడం మొదలుపెట్టారు.ఉగ్ర కార్యకలాపాలు సాగించే మహిళలకు "జమాత్ ఉల్ మోమినత్ " అనే పేరు పెట్టారు. ఈ దళానికి జైష్ అధినేత మసూద్ సోదరి సాదియా అజర్ నాయకత్వం వహిస్తోంది. ఇప్పటికే ఈ దళంలో ఉగ్రవాదుల భార్యలు చాలామంది చేరిపోయారు. వీరంతా కూడా ఆత్మాహుతి దాడులకు నేతృత్వం వహించే దిశగా శిక్షణ పొందినట్టు తెలుస్తోంది. వీరు ఇతర మహిళలకు కూడా శిక్షణ ఇస్తున్నట్టు సమాచారం. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత దళాలు పాకిస్థాన్లో జైష్ ఉగ్రవాద సంస్థ కార్యాలయాలపై దాడులు చేశాయి. ఈ దాడుల్లో సాదియా భర్త కన్నుమూశాడు. అప్పటినుంచి ఆమె భారత్ మీద తీవ్రస్థాయిలో ద్వేషం పెంచుకుంది. అందువల్లే పేద మహిళలను తన బృందంలో చేర్చుకుంటున్నది.పాకిస్తాన్లోని బహవల్పూర్, కరాచీ, హరీ పూర్, ముజఫర్బాద్, కోట్లి, మాన్సిరా వంటి ప్రాంతాలలో ఉన్న మహిళలను తన బృందంలోకి చేర్చుకుంటున్నది. సోషల్ మీడియా, వాట్సప్, ఇతర మార్గాల ద్వారా రిక్రూట్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. జమ్ము కాశ్మీర్, యూపీలో ఉన్న పేద ముస్లిం మహిళలను లక్ష్యంగా చేసుకొని తన ఉగ్రవాద దళంలోకి తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఫరీదాబాద్ ప్రాంతంలో పోలీసులకు చిక్కిన ఇద్దరు మహిళ ఉగ్రవాద డాక్టర్లు ఈమె దళానికి చెందిన వారిని తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ వర్గాలకు పూర్తిస్థాయిలో సమాచారం ఉండడంతో మహిళా ఉగ్రవాదులపై కన్నేసినట్టు తెలుస్తోంది.

### సిఐఐ సమ్మిట్

### రెండు రోజుల సదస్సుకు భారీ సెక్యూరిటీ

విశాఖపట్టణం, నవంబర్ 13, (న్యూస్ పల్స్) విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దాదాపు 3,500 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రత విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని తేల్చిచెప్పారు.సదస్సుకు హాజరయ్యే ప్రతి వీఐపీ విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేంత వరకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే బాధ్యతను పోలీసు శాఖ తీసుకుందని అనిత వివరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి అప్రమత్తత ప్రకటించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.తీవ్రవాదంతో పాటు "రాజకీయ ఉగ్రవాదం" పైనా తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అనిత వ్యాఖ్యానించారు.

# రాజీకొస్తున్న వర్మ...



హైదరాబాద్, నవంబర్ 13, దర్శకుడు రామ్ గోపాల్ వర్మలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ఆయన వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీ గుర్తించిన దర్శకుడు వర్మ. తొలుత తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. తరువాత బాలీవుడ్ లో సైతం తన దర్శకత్వ ప్రతిభను నిరూపించుకున్నారు. అటువంటి వర్మ పొలిటికల్ లైన్ లోకి వెళ్లారు. వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డిని మెప్పించేందుకు పొలిటికల్ సెటైరికల్ మూవీలు తీశారు. అంతటితో ఆగకుండా జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులను సైతం సోషల్ మీడియాలో ఇబ్బంది పెట్టారు. ఒక పేరు మోసిన దర్శకుడు నన్న విషయాన్ని హాలీవుడ్ స్థాయిలో చిల్లర వేషాలు వేశారు. తనను తాను తగ్గించుకున్నారు. ఒక క్రియేటివ్ డైరెక్టర్ గా పేరు పొందిన ఆయన వివాదాస్పదముద్ర వేసుకున్నారు. ఇప్పుడు దాని నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్నట్టుగా ఉన్నారు. అందులో భాగంగా మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. రామ్ చరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అభినందించారుతెలుగు చిత్ర పరిశ్రమలో శివ సినిమా ద్వారా ప్రవేశించారు రాంగోపాల్ వర్మ. నాగార్జునకు ఒక విజయవంతమైన సినిమా అందించగలిగారు. తెలుగు సినిమా ట్రెండ్ ను మార్చారు రామ్ గోపాల్ వర్మ. అనతి కాలంలోనే వైవిధ్య భరితమైన సినిమాలకు దర్శకత్వం అందించి తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. తన ప్రతిభ కేవలం తెలుగుకే కాదు.. హిందీ భాషలో సైతం అద్భుత విజయాలను దక్కించుకొని ఇండియన్ సినిమా హిస్టరీలో తన పేరును నిలుపుకున్నారు. కానీ అటువంటి దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తప్పటడుగులు వేశారు. రాజకీయాల వైపు దృష్టి మళ్లించారు. అలాగని నేరుగా కాదు. జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి సినిమాలు తీశారు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ ను తూలనాడారు. మెగా ఫ్యామిలీ పై విరుచుకుపడేవారు. అటువంటి ఆర్జీవి లో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫుల్ సైలెంట్ అయ్యారు రాంగోపాల్ వర్మ. కేసులను సైతం ఎదుర్కొని ఒకానొక దశలో అరెస్టు అవుతారని ప్రచారం నడిచింది. స్టేషన్ల చుట్టూ తిరుగుతూ.. కోర్టుల ద్వారా ఉపశమనం పొందారు. అయితే ఈ క్రమంలో రాంగోపాల్ వర్మ రాజీ పడ్డారన్న ప్రచారం నడిచింది. అందుకే కూటమి ప్రభుత్వం ఆయన విషయంలో వెనక్కి తగ్గినట్లు టాక్ నడిచింది. అయితే తాజాగా మెగాస్టార్ చిరంజీవికి ఏకంగా క్షమాపణలు చెప్పారు. మంచి మనిషిగా అభివర్ణించారు. ఆయన కుమారుడు రామ్ చరణ్ విషయంలో అడ్డగోలుగా మాట్లాడే ఆయన.. ఫస్ట్ టైం అభినందించారు. కచ్చితంగా తెర వెనుక ఏదో జరిగిందన్న అనుమానాలు ఉన్నాయి. ఇంతకుముందే ఇకనుంచి రాజకీయ చిత్రాలు చేయను.. రాజకీయ వ్యాఖ్యలు చేయను అంటూ ప్రకటన చేశారు రామ్ గోపాల్ వర్మ. దానికి కట్టుబడి ఉన్నారు కూడా. అయితే ఈ మార్పు వెనుక ఏదో జరిగిందన్న అనుమానం ఉంది. దానిపై మాత్రం క్లారిటీ రావడం లేదు. బహుశా కొందరు సినీ పెద్దలు రంగప్రవేశం చేసి రాజీ చేసి ఉంటారన్న టాక్ మాత్రం వినిపిస్తోంది. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

### చైతన్యపురి పరిధిలో విషాద ఘటన

### గ్యాస్ లీక్ చేసి వివాహిత ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ హైదరాబాద్లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ద్వారకాపురి కాలనీలో వుంటున్న ప్రవీణ్ రెడ్డి. భార్య ప్రతిభ లకు 2010లో వివాహం అయింది. ఎనిమిదవ తరగతి చదువుతున్న కూతురుంది.ప్రతిభ గ్యాస్ సిలిండర్ను స్వయంగా లీక్ చేసి ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో ఇంట్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. గాయపడిన మహిళను తొలుత సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తరువాత పరిస్థితి విషమించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఆ మహిళ గతంలో లైజాల్ తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు, తాజాగా గ్యాస్ సిలిండర్ లీక్ చేసి మరోసారి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వైద్యుల సమాచారం మేరకు, ఆమెకు 90 శాతానికి పైగా కాలిన గాయాలు ఉండగా, పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. చైతన్యపురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# జూబ్లీ ఓటమి ఎఫెక్ట్...
## నామమాత్రంగా మిగిలిన కమలం

హైదరాబాద్, నవంబర్ 13, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ వాతావరణం తారస్థాయికి చేరుకుంది. పోలింగ్ అనంతరం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ పార్టీ వార్ రూమ్‌లలో నూతన చర్చలకు దారితీశాయి. చాలా సర్వేలు కాంగ్రెస్ అభ్యర్థికి ఊతం ఇచ్చి, బీఆర్ఎస్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గెలుపోటములు ఎవరిపై ప్రభావం చూపుతాయన్న చర్చ కూడా జరుగుతోంది.ప్రతిష్ఠాత్మక ఉర్దూ మీడియా సంస్థ 'సియాసత్' వెల్లడించిన అంచనా ప్రకారం కాంగ్రెస్ ఓటింగ్ శాతం 48గా, బీఆర్ఎస్ 42గా నమోదైంది. ఇదే సమయంలో 'డెక్కన్ క్రానికల్' మాత్రం బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపింది. రెండు అంచనాలు భిన్నంగా ఉన్న నేపథ్యంలో తుది ఫలితాలను ఊహించడం కష్టతరంగా మారాయి. ఈసారి జూబ్లీహిల్స్‌లో ఓటింగ్ శాతం 50 దాటకపోవడం కీలకంగా మారింది. సాధారణంగా తక్కువ పోలింగ్ అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తుంది. వ్యతిరేకత ఉన్నప్పుడు ఎక్కువ ఓటింగ్ నమోదవడం విపక్షానికి అనుకూలంగా ఉంటుంది. తాజాగా పోలింగ్ కాంగ్రెస్ ఉత్సాహాన్ని బీఆర్ఎస్‌లో టెన్షన్ పెంచింది.ఈ ఉప ఎన్నికలో బీజేపీ నామమాత్రంగా పోటీ చేసినప్పటికీ, ప్రభావం పరిమితంగానే కనిపించింది. 2023లో 3.6 శాతం ఓటు పొందిన ఈ పార్టీ, ఈసారి 6 నుంచి 7 శాతం వరకు పెరగవచ్చని సర్వే సంస్థలు సూచించాయి. అయినా, ప్రధాన పోరు కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్యే సాగిందని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయిముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ పోరులో తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టారు. అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇచ్చిన నిర్ణయం కూడా వ్యూహాత్మకంగా భావిస్తున్నారు. ప్రత్యేకంగా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీతో రేవంత్ చర్చించి ముస్లిం ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేశారు. గత ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న నవీన్ యాదవ్ ఈసారి పోటీ చేయకపోవడం ఆ వ్యూహానికి అనుకూలమైంది.బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాగంటి సునీత అభ్యర్థిత్వం, ప్రచారం ఇవన్నీ కేటీఆర్ సమన్వయంతో జరిగాయి. అయితే ఫలితాలు ప్రతికూలంగా రాకుండా ఉండాలనే భయం పార్టీలో కనిపిస్తోంది. కేటీఆర్ భవిష్యత్ రాజకీయ భూమికను ఈ ఫలితం ప్రభావితం చేయవచ్చని పార్టీ వర్గాల అభిప్రాయం. ఓటమిని ముందే ఊహించిన గులాబీ బాస్ కేసీఆర్.. సునీతకు ఓటు వేయమని కనీసం ప్రకటన కూడా విడుదల చేయలేదు.జూబ్లీహిల్స్‌లో ఇంతవరకు కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భం లేదు. టీడీపీ, బీఆర్ఎస్‌లు మాత్రమే వరుసగా గెలిచాయి. ఈసారి కాంగ్రెస్ విజయవంతమైతే, రేవంత్‌రెడ్డి రాజకీయ బలం కొత్త దిశగా మార్పు అవుతుంది. ఇది భవిష్యత్తు తెలంగాణ రాజకీయ సమీకరణాలను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# కేసీఆర్ ఉంటే ఆ లెక్కేవేరా..

హైదరాబాద్, నవంబర్ 13, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ కు పట్టం కట్టడంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొత్త చర్చ జరుగుతోంది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ దే విజయం అని ప్రకటించినప్పటికీ.. 4 నుంచి 7 శాతం లోపే మెజారిటీ ఉండొచ్చనే అంచనాలు ఉండటంతో తమ పార్టీ గెలుపుపై బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఆశలు సన్నగిల్లాయి. తమ పార్టీ అధినేత కేసీఆర్.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి వచ్చి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేదన్న టాక్ బీఆర్ఎస్ లో వినిపిస్తోంది.వాస్తవానికి జూబ్లీహిల్స్ ప్రజలు తమవైపే ఉన్నారని, అయితే మరింత పటిష్ట వ్యూహాన్ని అమలు చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదన్న చర్చ బీఆర్ఎస్ లో జరుగుతోంది. ఎగ్జిట్ పోల్స్ సర్వే ఫలితాలు చూస్తే కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు మధ్య పెద్ద వ్యత్యాసం ఏమీ లేకపోవడం ఇప్పుడు బీఆర్ఎస్ ను ఆలోచనలో పడేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఇంకాస్త ఎఫర్ట్ పెట్టి ఉంటే బాగుండేదన్న చర్చ గులాబీ పార్టీ నేతల్లో జరుగుతోంది.అందులో ప్రధానంగా పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేదన్న అభిప్రాయం బీఆర్ఎస్ పార్టీలో వ్యక్తమవుతోందని తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఒక్క రోడ్ షో లో పాల్గొని ప్రసంగించినా.. ఆ ప్రభావం చాలా ఉండేదన్న టాక్ బీఆర్ఎస్ లో వినిపిస్తోంది. అలా కాకపోయినా కనీసం కేసీఆర్ తో జూబ్లీహిల్స్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడించి, ఒక చిన్న వీడియో సందేశం ఇప్పించినా బాగుండేదని అంటున్నారు. కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రచారం చేస్తే కచ్చితంగా 4 నుంచి 5శాతం ఓటర్లు ప్రభావితం అయ్యేవారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారానికి రాకపోవడాన్ని అధికార కాంగ్రెస్ తమకు అనుకూలంగా మార్చుకుందన్న చర్చ జరుగుతోంది. కేసీఆర్ ఓటు అడగనప్పుడు వారి అభ్యర్థికి ఓటు వేయాల్సిన అవసరం ఏముందన్న కోణంలో రేవంత్ రెడ్డి లేవనెత్తిన పాయింట్ కాంగ్రెస్ కు కలిసి వచ్చిందనే గుసగుసలు బీఆర్ఎస్ లో వినిపిస్తున్నాయి. ప్రచార సమయంలో తాము గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తూ వచ్చిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు కేసీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారానికి వచ్చి ఉంటే.. పరిస్థితి మరోలా ఉండేదని చర్చించుకుంటున్నారు అనే టాక్ వినిపిస్తోంది.

# మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్ సరిహద్దు ఆవాసం కోసం పులుల సంచారం..!

అదిలాబాద్, నవంబర్ 13, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో పెద్దపులుల సంచారం అలజడి కలకలం రేపుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులోని తిప్పేశ్వర్ పులుల అభయారణ్యం నుండి పెన్ గంగానదీ తీరం దాటి తెలంగాణ సరిహద్దు దాటి ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశిస్తూ రైతుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. అటు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సరిహద్దుల్లో తడోబా అభయారణ్యం నుండి జిల్లాలోకి పులులు సంచరిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ఇక్కడే తిష్టవేసి పశువులు, మేకల గుంపులపై దాడి చేసి హతమారుస్తున్నాయి.కొన్ని రోజుల క్రితం ఆదిలాబాద్ భీంపూర్ మండలంలోని సరిహద్దు గ్రామాల్లో పత్తి చేనులో పులి కనిపించింది.

కొందరు రైతులు ధైర్యంగా సెల్ ఫోన్ లో పులి ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అక్కడి పరిసర ప్రాంతాల్లో పులి కదలికలతో పత్తి ఏరే రైతులు కూలీలు భయాందోళనకు గురయ్యారు. పొలాల్లో రైతులు టపాసులు కాల్చి పనులు చేస్తున్నారు. అక్కడ నుంచి వెళ్ళిన పులి సరిహద్దులో గల బోథ్ మండలంలోని నిగిని, కంటెగాం, రఘునాథ్ పూర్, అజ్జర్, వజ్జర్, చింతల్ బోరి, దేద్రా అటవీ శివారు గ్రామాల్లో సంచరిస్తోంది.

అయితే పెద్దపులి అలికిడికి గ్రామాలన్ని వణికిపోతున్నాయి.సరిహద్దు మహారాష్ట్రలోని చికిలి, శివిని, డాంకి, ఈసాపూర్, ఘన్ పూర్ మీదుగా ఓ ఆడపులి సంచరిస్తూ రైతుల్లో హడలెత్తిస్తుంది. అయితే పెంపుడు జంతువులైన ఆవులు, గేదెలు, మేకలను ఈ పెద్దపులి వేటాడి చంపినప్పుడే పులిజాడ నీడలు బయటపడుతున్నాయి. సామాన్య ప్రజలు, రైతులు పత్తి పంట చేనులోకి వెళ్లి పలు సందర్భాల్లో పెద్దపులిని చూసి బీతిల్లిపోవడం ఈవిషయాన్ని అటవీ అధికారులకు సమాచారం అందించడం జరుగుతుంది.

ఇదివరకే సరిహద్దులోనీ కంటెగాం, రఘునాథ్ పూర్, నిగిని ప్రాంతాల్లో అటవీ సిబ్బంది పెద్దపులి కదలికలపై అన్వేషణ సాగిస్తూ పాదముద్రలు సేకరిస్తున్నారు. మరోవైపు అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రలు సేకరించి ట్రాప్ కెమెరాలను పెట్టీ పులి కదలికలపై నిఘా పెంచారు. రైతులు మాత్రం ఉదయం సాయంత్రం పూటల్లో పంట చేలకు వెళ్లవద్దని, పగలు వెలుతురున్నప్పుడు పంట చేలకు గుంపులు గుంపులుగా వెళ్లాలని, పెద్దపులి కనిపిస్తే అరుపులు కేకలతో హాడావుడి చేయాలని ఆటవీ అధికారులు సూచిస్తున్నారు. ఈ విషయమై బోథ్ అటవీశాఖ రేంజ్ అధికారి ప్రణయ్ పులి సంచారం వాస్తవమేనన్నారు. ప్రతీ ఏటా అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల్లో ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో పెద్దపులి సంచరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ మాసాల్లోనే మేటింగ్ కోసం అనువైన వాతావరణం ఉంటుందన్నారు. పులి ఆవాసం కోసం ఈ ప్రాంతానికి తరచూ వస్తూ పోవడం ఈ కాలంలో శరమాములేనని, వ్యవసాయ పనుల్లో ఉండే కూలీలు రైతులు అప్రమత్తంగా ఉండేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పులి కదలికలపై ఎప్పటికప్పుడు పాదముద్రలు సేకరించి ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పులి సంచరించే ప్రాంతాల్లో రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండి గుంపులు గుంపులుగా ఉండాలన్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పనులు చేసుకుని వెళ్లాలని పులికి ఎలాంటి హాని చేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

అయితే ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని సరిహద్దు అటవీ ప్రాంతంలో ఆడపులి జిల్లాలోని భీంపూర్ మండల సరిహద్దుల్లోనీ అటవీ ప్రాంతంలో మగపులి కదలికలు మేటింగ్ కోసమేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఆవాసానికి అనువైన ప్రదేశం కావడంతో తిప్పేశ్వర్ అభయారణ్యం దాటి జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయన్నాయి. ఇటీవల భీంపూర్ మండలంలోని తాంసి (కె) గ్రామ శివారులో గొంటిముక్కల అశోక్ పత్తి చేనులో పెద్దపులిని చూసి పరుగు పరుగున గ్రామానికి చేరుకున్నారు. పులి కదలికలను పసిగట్టి సెల్ ఫోన్ లో చిత్రీకరించారు. తాంసి (కె)గొల్లఘాట్, అర్లి, భగవాన్ పూర్ వడగాం, సరిహద్దు గ్రామాల్లో మగపులి చేస్తుంది. పత్తి, సోయాబిన్ రైతులు పంట చేతికి వచ్చే దశలో చేనుకు వెళ్లా లంటేనే భయంతో వణికిపోతున్నారు. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఆవాసం అనువుగా ఉండటం, మరోవైపు వణ్య ప్రాణుల సంఖ్య పెరుగడంతో పెద్దపులుల రాకపోకలు ఈ ప్రాంతాల్లో పెరిగిపోయాయి.అటు కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్ పేట్, కౌటాల, దేహేగాం, కాగజ్ నగర్ అటవీ ప్రాంతాల్లోనూ పెద్ద పులులు సంచరిస్తున్నాయి. పులులు సంచరించే ప్రాంతాల్లో అటవీశాఖ అధికారులు పాదముద్రలను సేకరిస్తూ ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తూ రైతులు కూలీలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల్లో డప్పు చాటింపు సైతం నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.

## విస్తృతంగా ప్రైవేటు బస్సుల తనిఖీలు

బాపట్లలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు బుధవారం రాత్రి విస్తృతంగా ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. బాపట్ల నుంచి హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం వంటి పట్టణాలకు వెళ్లే పలు బస్సులపై ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రైవేటు బస్సులో ఎమర్జెన్సీ ద్వారం తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అలాగే ప్రయాణికుల భద్రత కోసం ప్రతి కిటికీ పక్కన హేమర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కిటికీ అద్దంపై అత్యవసర పరిస్థితుల్లో పగలగొట్టి బయటకు రాగలరనే సూచన స్పష్టంగా రాసి ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రమాదం సంభవించినప్పుడు బస్సు లోపల అలారం వెంటనే మోగేలా ఉండటాన్ని, ఇలాంటివన్నీ రెగ్యులర్గా తనిఖీ చేయాలన్నారు. అదేవిధంగా, బస్సులో అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగించగల అగ్నిని ఆర్పే గ్యాస్ సిలిండర్ ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని డ్రైవర్లకు సూచనలు జారీ చేశారు. ప్రమాద సూచనలు గమనించిన వెంటనే ప్రయాణికులు డ్రైవర్ను అప్రమత్తం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు

# స్థానిక సమరానికి సై...

హైదరాబాద్, నవంబర్ 13,: స్థానిక ఎన్నికలు పెట్టాలనుకున్నారు. నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. కట్ చేస్తే రిజర్వేషన్ల పీటముడితో..బీసీ కోటా జీవో, ఎన్నికల నోటిఫికేషన్ రెండూ రద్దయ్యాయి. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చినట్లు అయ్యింది. ఇప్పుడు జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్‌లో మళ్లీ ఆశలు రేకెత్తిస్తోంది. ఇన్నాళ్లు గ్రౌండ్‌లో పరిస్థితులు ఉలా ఉన్నాయన్న ఆందోళన ఉండేది.యూరియా ఇవ్వలేదని రైతులు కోపంగా ఉన్నారన్న టాక్..రైతు భరోసా నిధులు జమ చేయడంలో ఆలస్యం..ఆరు గ్యారెంటీల అమలు కాకపోవడంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం ఉంది. కానీ జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అదంతా సైడ్ అయిపోయినట్లేనని భావిస్తోందట అధికార కాంగ్రెస్. జూబ్లీహిల్స్ రిజల్ట్ వచ్చిన తర్వాత..ఆ గెలుపు జోష్‌లో స్థానిక ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు రెడీ అవుతోందట సర్కార్.అయితే రిజర్వేషన్లను 50శాతం మించకుండా చూడాలని హైకోర్టు ఇప్పటికే స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించకుండా చూస్తే.. బీసీలకు 23 శాతం మాత్రమే రిజర్వేషన్లు దక్కుతాయి. అలా చేస్తే అసెంబ్లీ ఎన్నికలప్పుడు బీసీలకు ఇచ్చిన హామీ 42శాతం రిజర్వేషన్ల హామీని నిలబెట్టుకునే పరిస్థితి లేదు. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసిన ప్రయత్నాలేవీ వర్కౌట్ కాలేదు. మరోవైపు స్థానిక ఎన్నికలను పెట్టాలని..గ్రామాల్లో పరిపాలన పడకేయడం సరికాదంటూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలంటూ అల్టిమేటం జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల విషయంలో పాత పద్దతిని ఫాలో కావాలనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చిందట. పాత పద్దతిలో 50శాతానికి రిజర్వేషన్లు మించకుండా జీవో ఇచ్చి..మిగతా రిజర్వేషన్లను పార్టీపరంగా ఇంప్లిమెంట్ చేయాలని డిసైడ్ అయ్యిందట. పాత పద్దతిలో ఎన్నికల నిర్వహణ కోసం త్వరలో క్యాబినెట్ భేటీలో డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు. వాస్తవానికి 12వ తేదీన క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని భావించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు బిజీగా గడపడంతో..రెండు రోజులు ఆగి రిజల్ట్ వచ్చాక మంత్రివర్గ భేటీ ఉండబోతందట. జూబ్లీహిల్స్‌లో కచ్చితంగా గెలుస్తామని ధీమాగా ఉండటంతో..ఫలితాలు వచ్చిన తర్వాత క్యాబినెట్ సమావేశం నిర్వహించి ..స్థానిక సమరంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తోందట అధికార పార్టీ. అంతా అనుకున్నట్లుగా జరిగితే డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు పెట్టబోతున్నారట. ఈ సారైనా లోకల్ బాడీ పోల్స్ జరిగేనా..లేక మళ్లీ ఏమైనా చిక్కులు వచ్చిపడుతాయో వేచి చూడాలి మరి.

# కొత్త రైల్వే లైన్ కు లైన్ క్లియర్

మహబూబ్ నగర్, నవంబర్ 13, మహబూబ్‌నగర్– డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే రైళ్ల రాకపోకలు మెరుగుపడటంతో పాటు సరకు రవాణా సామర్థ్యం పెరిగి, దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది.ప్రయాణికులకు శుభవార్త. మహబూబ్‌నగర్– డోన్ రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ కీలక ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం బుధవారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రైల్వే చట్టం, 1989లోని సెక్షన్ 20ఏ ప్రకారం.. ఈ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు కోసం భూములు ప్రజా ప్రయోజనాలకు అత్యవసరం అని కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అవసరమైన భూములను సేకరించేందుకు రైల్వే శాఖకు అధికారికంగా మార్గం సుగమమైంది.నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి 30 రోజుల వ్యవధిలోగా భూముల యజమానులు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా సమర్పించవచ్చు. ఈ అభ్యంతరాలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, మహబూబ్‌నగర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. సమర్పించిన అభ్యంతరాలు, ఇతర వివరాలను అధికారులు పూర్తిగా సమీక్షించిన తర్వాతే భూసేకరణపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా పూర్తి చేయాలని రైల్వే శాఖ ఆదేశించింది.మహబూబ్‌నగర్–డోన్ మార్గం దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన రైల్వే కారిడార్లలో ఒకటి. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతుంది. సింగిల్ లైన్ కావడం వల్ల ఈ మార్గంలో రైళ్ల రాకపోకలకు జాప్యం జరిగేది, ముఖ్యంగా రద్దీ సమయాల్లో రైలు గంటల తరబడి నిలిచిపోయే పరిస్థితి ఉండేది. దక్షిణ మధ్య రైల్వే తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు ముఖ్యంగా రెండు ప్రధాన లక్ష్యాలను సాధించడానికి ఏర్పాటు చేస్తున్నారు. డబ్లింగ్ పూర్తయితే ఈ మార్గంలో అదనపు ప్యాసింజర్ రైళ్లను నడపవచ్చు. ప్రస్తుతం ఉన్న రైళ్ల ప్రయాణ సమయం తగ్గుతుంది. వేగంగా, సమయానికి రైళ్లు గమ్యస్థానాలకు చేరుకోగలుగుతాయి. ఈ మార్గం ద్వారా బొగ్గు, సిమెంట్, ఆహార ధాన్యాల వంటి సరకు రవాణా జరుగుతుంది. డబ్లింగ్‌తో సరకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది, తద్వారా స్థానిక పరిశ్రమలకు, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభిస్తుంది.

ఈ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. మెరుగైన రైలు కనెక్టివిటీ వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ డబ్లింగ్ పనులు పూర్తయితే.. దక్షిణ భారతం వైపు వెళ్లే రైల్వే నెట్‌వర్క్ మరింత పటిష్టమవుతుందని రైల్వే అధికారులు భావిస్తున్నారు.

# రాయదుర్గంలో గజం మూడున్నర లక్షలు..

హైదరాబాద్, నవంబర్ 13, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ గత కొన్నేళ్లలో భారీగా పెరిగిపోయింది. నగరంలో ఎక్కడ చూసినా గజం లక్షల్లో పలుకుతోంది. ఇక సర్కార్ భూములను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్వహించే వేలంలో రికార్డు ధరలు మోగుతున్నాయి. తాజాగా రాయదుర్గంలో చదరపు గజానికి ఏకంగా రూ.3.40 లక్షలు పలికి అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. అయితే 8 ఏళ్లలోనే ఆ భూమి ఏకంగా 4 రెట్లు పెరగడం గమనార్హం.తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఇక హైదరాబాద్ , నగర చుట్టు పక్కల జరుగుతున్న అభివృద్ధితో.. రియల్ ఎస్టేట్ రంగం అంచనాలకు మించి రికార్డులు సృష్టిస్తోంది. నగరంలో కీలక ప్రాంతాల్లో భూముల ధరలు చూస్తే.. కళ్లు తిరిగిపోవాల్సిందే. సామాన్యులే కాదు.. ధనవంతులు కూడా కొనలేని రీతిలో భూముల ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములు కూడా.. హైదరాబాద్‌లో ఉండటంతో.. అది బంగారు బాతులా మారింది. దీంతో రాష్ట్ర ఖజానా నింపేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడూ భూములను విక్రయిస్తూ ఉంటుంది. వేలం ద్వారా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతుంది.తాజాగా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన వేలంలో రికార్డు ధర పలికింది. హైదరాబాద్ నాలెడ్జ్ సిటీకి మధ్యలో ఉన్న రాయదుర్గం ప్రాంతంలో వేలం నిర్వహించగా.. కళ్లు బైర్లుకమ్మే ధర వచ్చింది. ఒక ఎకరం భూమిని వేలం వేయగా.. ఒక్కో చదరపు గజానికి రూ.3,40,000ల చొప్పున గణనీయమైన ధర పలికి.. అందర్నీ షాక్‌కు గురి చేసింది.ఒక చదరపు గజానికి రూ.3.40 లక్షల రికార్డు స్థాయి ధరతో తాజాగా నిర్వహించిన ఈ వేలం.. గత రికార్డును బద్దలు కొట్టింది. గతంలో 2017లో ఇదే ప్రాంతంలో చదరపు గజం రూ.88 వేలు పలికింది. కానీ గత 8 ఏళ్లలోనే ఆ భూమి ధర ఆకాశాన్నంటడంతో అంతా అవాక్కయ్యారు. ఈ కొత్త ధర పాత రికార్డు కంటే 4 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ 4 రెట్ల ధర కేవలం 8 ఏళ్లలోనే రావడం గమనార్హం. రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో గజం రూ.3.40 లక్షలు పలికినట్లు టీజీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ కె.శశాంక వెల్లడించారు. మొత్తం 4700 గజాల స్థలాన్ని విక్రయించగా.. రూ.159.80 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు.ఇక రాయదుర్గం భూమికి ఇంతటి భారీ ధర పలకడానికి పలు కారణాలు ఉన్నాయి. నాలెడ్జ్ సిటీలోని బొటిక్ మిక్స్‌డ్ యూజ్ ప్లాట్‌కు ఉన్న బలమైన డిమాండేనని తెలుస్తోంది. అక్కడ పరిమితంగా, అధిక నాణ్యత గల స్థలాలకు ఎంతటి అపారమైన విలువ లభిస్తుందో ఈ వేలం రుజువు చేసిందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. అత్యంత ఖరీదైన ఈ వేలం.. హైదరాబాద్ నగరాన్ని అగ్రశ్రేణి పెట్టుబడి గమ్యస్థానంగా మరింత పటిష్టం చేస్తుందని చెబుతున్నారు. అదే సమయంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలిపారు.

# అప్పుడే చలి చంపేస్తోంది....

హైదరాబాద్, నవంబర్ 13, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ ఫ్లూ లక్షణాలపై జాగ్రత్త వహించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత గణనీయంగా పెరగడంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంది. కొమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ)లో మంగళవారం రాత్రి అత్యంత కనిష్ఠంగా 10.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ శేరిలింగంపల్లి హెచ్‌సీయూ ప్రాంతంలో 14.8 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఉదయం పొగమంచు, చలిగాలులు, రాత్రి వేళల్లో చలి తీవ్రత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

రాష్ట్రంలో సగటున 4 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని తెలిపారు. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రతలు 13 నుంచి 17 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందన్నారు. రాబోయే వారం రోజులు ఇదే తరహా చలి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురం భీం-ఆసిఫాబాద్, నల్గొండ, భద్రాచలం, రామగుండం, రంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి, పటాన్‌చెరు, నిజామాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ శివారు హయత్‌నగర్ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 26 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉన్నా.. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రం అత్యల్పానికి పడిపోతాయన్నారు. చాలా ప్రాంతాల్లో 16 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ (డీహెచ్) రవీందర్ నాయక్ తెలిపారు. రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లను వెంటనే కలవాలన్నారు. గర్భిణులు, ఐదేళ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు లేదా అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలన్నారు.

మరో వారం రోజులు ఇదే తరహా వాతావరణం ఉంటుందన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆర్టీసీ లో రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశాలు అన్వేషించాలి మంత్రి పొన్నం



హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కొత్త కాలనీ లకు అనుగుణంగా బస్సు రూట్ లు పెంచేలా స్టడీ చేయండి. సంస్థ రెవెన్యూ పెంచుకోవడానికి అవకాశాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
గురువారం నాడు అయన –ఆర్టీసీ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం లో మాట్లాడారు.
మంత్రి మాట్లాడుతూ కారుణ్య నియామకాల కింద నియమించిన కండక్టర్ ల ప్రొవిజన్ పిరియడ్ 3 సంవత్సరాల నుండి 2 సంవత్సరాలకు తగ్గించేలా పరిశీలించండి. కష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపో లపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. లాభాల్లోకి వచ్చేలా ఆయా డిపోలకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. అరంఘార్ లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణం కోసం ఆర్టీసీ , పోలీస్ శాఖల భూ బదలాయింపు పై చర్చించాలని అన్నారు.
నగరంలో కొత్త బస్సు డిపో లకు స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి. బస్సు ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేయాలి. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఫోర్త్ సిటీ లో బస్ టెర్మినల్ ఏర్పాటు ,బస్సు సౌకర్యాల పై అధ్యయనం చేయాలి. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కండక్టర్ లు ,డ్రైవర్లు ఇతర ఉద్యోగులతో జూమ్ సమావేశం నిర్వహిస్తానని అన్నారు.

# ఐటిఐ విద్యార్ధులకు సైబర్ నేరాలపై అవగాహన





ఏలూరు సైబర్ నేరగాళ్ల వలలో చెప్పకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శక్తి టీం సీఐ సుబ్బారావు సూచించారు ఏలూరు సత్రంపాడు లోని ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల పోలీస్ సేవలు పట్ల శక్తి టీం సిబ్బందిఅవగాహన కల్పించారు. సైబర్ నేరాల కోసం 1930, మహిళా రక్షణ కోసం 181 అత్యవసర సమయాలలో 112 సేవలు వినియోగించుకుని పోలీసుల సహాయాన్ని పొందవచ్చునని వారికి సూచించారు. అప్రమత్తతే నేరాల నివారణ అని సిఐ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బందితో పాటు శక్తి టీమ్ ఎస్ఐ నాగమణి పాల్గొన్నారు

# కూకట్ పల్లి భాగ్యనగర్ లో మద్యం షాపుకు వ్యతిరేకంగా ఆందోళన

హైదరాబాద్ కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో తమ కాలనీలో మద్యం షాపు వద్దంటూ మహిళలు కాలనీవాసులు రోడెక్కారు. భాగ్యనగర్ కాలనీలో కెపిహెచ్ఇ మెట్రో స్టేషన్ ఆనుకునిఉన్న కాంప్లెక్స్ లో మద్యం దుకాణం వల్ల తమకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయని మహిళలు ఆందోళన చేపట్టారు. గురువారం కాలనీవాసులు మహిళలు అందరూ కలిసి రోడ్డుపై ప్రదర్శన నిర్వహించి నడిరోడ్డుపై టెంట్ హౌస్ వేసుకొని ధర్నా నిర్వహించారు.తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఇక్కడ షాపు వద్దంటూ కోర్టుకి అలాగే పోలీసుల వద్దకు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లినప్పటికీ అందరూ హామీలు ఇచ్చారు తప్పితే షాపును తీయడం లేదని అన్నారు. ఈ మందు బాబులు ఇక్కడ తిష్ట వేయటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమకు న్యాయం చేయాలంటే ఎవరిని సంప్రదించాలో కూడా అర్థం కాని పరిస్థితిలో తామున్నామని అన్నారు. మహిళలు, పిల్లలు ఇటువైపు ఈ రోడ్డు కూడా వెళ్లడానికి భయపడుతున్నారని మందుబాబులు తమను రకరకాలుగా వేధిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా తమ వినతిని మన్నించి ఈ షాపు ఇక్కడ ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

**అనేక రంగాల్లో పెట్టుబడులకు అనువైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్**
**గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందున్నాం...**
**షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యమిస్తున్నాం**
**ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



విశాఖపట్నం, నవంబర్ 13: రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్దం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పాపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఆర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చుకున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.



# రెండు బైకులు గుద్దుకున్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

నాయుడుపేట: –రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన తిరుపతి జిల్లా నాయుడుపేట శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ లోని అవని అపార్ట్మెంట్ వద్ద గురువారం ఉదయం చోటు చేసుకుంది. అవని అపార్ట్మెంట్ ఎదురుగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్న ఒక వ్యక్తి చూసుకోకుండా మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుతున్న సమయంలో నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి తాల్వాయిపాడు వైపు వెళుతున్న ఇద్దరు యువకులు బైక్ పై అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.ఈ ప్రమాదంలో హోటల్ యజమానికి తలకి కాలుకి తీవ్ర గాయాలయ్యాయి యువకులు ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చుట్టుపక్కల వాళ్లు అంబులెన్స్ కి సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను అంబులెన్స్ లో వైద్యశాలకు తరలించారు.

## ఈఎస్ఐ ఆసుపత్రిలో సర్వర్లు మొరాయింపు రోగుల నిరీక్షణ

హైదరాబాద్ సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో అవుట్ పేషంట్లు ఇబ్బంది పడుతున్నారను. గురువారం ఉదయం నుండి సర్వర్లు పను చేయడం లేదు. దీనితో ఓపి బుక్ చేసుకునేందుకు అవుట్ పేషెంట్స్ ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్లో ఆండ్రాయిడ్ యాప్ డౌన్లోడ్ చేసుకోని బుక్ చేసుకోవాలని ఈఎస్ఐ సిబ్బంది సూచిస్తున్నారు. యాప్ వివరాలు పెట్టి ఈఎస్ఐ సిబ్బంది చేతులెత్తేసారు. యాప్ లో ఆప్షన్స్ తెలియక రోగులు ఓపి బుక్ చేసుకోలేకపోతున్నారు. సర్వర్ మొరాయిస్తుండడంతో ఓపి పేపర్ తీసుకోలేకపోతున్నారు. గంటల తరబడి వందలాది మంది రోగులు వేచి వున్నారు.

## పేరంచర్ల తెల్ల క్వారీ కార్మికుల ఆందోళన

గుంటూరు ఇబ్రహీంపట్నం లో రాష్ట్ర మైనింగ్ కార్యాలయం వద్ద పేరంచర్ల తెల్ల క్వారీ కార్మికులు ఆందోళనకు దిగారు. క్వారీ కి వెళ్ళనీయకుండా స్థానిక బడా బాబు అడ్డుకుంటాడని ఆందోళన దిగారు. పుస్తెలు తాకట్టు పెట్టి క్వారీ లీజుకు 40 లక్షలు కట్టి నష్టపోయామని వాపోతున్నారు. 13 నెలల నుండి క్వారీ కి వెళ్లకుండా పివిఆర్ అనే వ్యక్తి అడ్డుకుంటున్నారని ఆందోళనకు దిగారు. అక్రమంగా క్వారీలో మైనింగ్ చేస్తూ తమను తమ క్వారీకి వెళ్ళనీకుండా అడ్డుకుంటున్నాడని చెబుతున్నారు. క్వారీకి కార్మికులకు అండగా వడ్డెర కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నిరసన తెలుపుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని ముఖ్యమంత్రి, మనీ శాఖ మంత్రి స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. బాధితులు తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యం అని వాపోతున్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బిసి జేఏసీ ఛైర్మెన్ , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ లతోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ... హైదరాబాద్ బర్కత్ పురా లో విద్యార్థులతో కలిసి ఆర్ కృష్ణయ్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం కుల గణన చేపట్టి , చట్టసభలో బిల్లు ఆమోదించిన గవర్నర్ కు పంపించారని గుర్తు చేశారు. అందువల్ల ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు ఉండవన్నారు. హైకోర్టులో రిజర్వేషన్ల బిల్లు పై ప్రభుత్వం సమర్ధవంతమైన న్యాయవాదులను పెట్టి , వాదించాలని కోరారు. 42 శాతం రిజర్వేషలపై న్యాయస్థానంలో గెలుస్తారని ఆర్ కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన భారత్-ఈయూ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం

విశాఖపట్నం భారత్-ఈయూ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం ముగిసింది. సమావేశానికి ఫెబీ ప్రతినిధులతో సహా నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి రంగమే ప్రపంచ వ్యాప్తంగా కీలకమైందని పేర్కొన్నారు. సుస్థిరాభివృద్ధిలో భారత్ -ఈయూ మరింత సమర్ధంగా కలసి పనిచేయాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయని అన్నారు.
అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దామని పిలుపునిస్తున్నానని అన్నారు.
ప్రస్తుతం భారత్ నౌకా నిర్మాణంలో వెనుకబడి ఉంది... ఈ రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిస్తున్నాను. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా మారిందని అన్నారు.

## ఏ కొండూరు లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి

తిరువూరు ఏ.కొండూరు మండలం, ఏ. కొండూరు గ్రామ మార్కెట్ యార్డు లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని శాసన సభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉండేందుకు, మంచి గిట్టు బాటు ధరకు కొనుగోలు చేసేలా ఈ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
రైతులు కూడా ఈ పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, తేమ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అందరికీ అందుబాటులో ఈ కొనుగోలు కేంద్రాలు ఉండటం వలన రైతులకు ఎంతో సహాయపడుతుందని అన్నారు.

## ఆర్టీసీ బస్సులో పొగలు

గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా మానపాడ్ మండలం మద్దూరు స్టేజ్ సమీపములో అయిజ నుండి కర్నూలు వెళ్ళే బస్సు టైర్లో పొగలు వ్యాపించాయి. దానిని గమనించిన ప్రయాణికులు అరుపులు,కేకలు వేశారు.. బస్సు కిటికిల ద్వారా కిందికి దిగి ప్రయాణికులు పారిపోయారు. డ్రైవర్ బస్సును ఆపి మంటలను అదుపులోకి తెచ్చాడు. దాంతో ప్రయాణికులు ఉపిరి పీల్చుకున్నారు.

## పోలీసులకు వాహనాల అందజేత

కాకినాడ పోలీసశాఖను బలోపేతం చేసి తద్వారా ప్రజల రక్షణకు పెద్దపీట వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఎంపీ నిధుల ద్వారా 36 లక్షలతో సమకూర్చిన టీయూవీ వాహనాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బిందు మాధవ్ కు అందజేశారు. కాకినాడ ఎస్డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్,డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## పాడి బిల్లులకోసం వీరవెల్లి గ్రామ రైతుల బైఠాయింపు

యాదాద్రి భువనగిరి పాడి రైతులకు 8 బిల్లులు చెల్లించాలంటూ భువనగిరి పాల శీతలీకరణ కేంద్రం ముందు ప్రధాన రహదారి పై వీర వెల్లి గ్రామ రైతులు బైఠాయించారు. ప్రధాన రహదారి పై బైఠాయించటం తో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. వీరవెల్లి గ్రామానికి సుమారు 120 మంది రైతులకు 24 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని పాడి రైతుల ఆరోపణ. వెంటనే పాడి రైతుల బిల్లు లను చెల్లించాలని డిమాండ్ చేసారు.

## దేవాలయంలో చోరీ

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పెట్ వద్ద మహాలక్ష్మి కాలనీ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో నిన్న అర్ధరాత్రి దేవాలయం ముఖద్వారం పగలగొట్టి సిసి టీవీ కెమెరాల కనెక్షన్ ను కట్ చేసి చోరీ, అమ్మవారి మంగళసూత్రం ముక్కుపుడక తో పాటు 500 గ్రాముల వెండి నగలు, హుండీని పగలగొట్టి 30 వేల రూపాయల నగదును గుర్తుతెలియని దుండగులు ఎత్తుకొని వెళ్లారు. నిర్మల్ టౌన్ పోలీసులు ఘటనస్థలికి చేరుకొని ఫింగర్ ప్రింట్ డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో ఉగ్రజాడల కోసం ఏటీఎస్ గాలింపులు

విజయవాడ ఆంధ్రప్రదేశ్లో ఉగ్ర జాడల కోసం పోలీసులు జల్లెడపడుతున్నారు. విజయనగరం, విశాఖపట్నం, గుంటూరులో ఉగ్రవాద అనుమానితులపై భారీ సోదాలు నిర్వహించారు. గుంటూరులో స్లీపర్ సెల్స్ ఉన్నాయనే సమాచారంతో ముంబై ఏటీఎస్ ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టింది. గుంటూరులో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై దృష్టి పెట్టారు. ఉగ్ర మూలాలు ఉన్నాయనే అనుమానంతో ఏటీఎస్ విచారణ కొనసాగిస్తోంది. స్థానిక పోలీసులతో సమన్వయంతో గాలింపులు వేగవంతం చేసారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పనుల ప్రగతిపై సమీక్ష



సిద్దిపేట మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి మరియు పర్యవేక్షణ దిశా సమావేశం ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభ కు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు.

పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన మరియు ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

2019-20 నుండి మంజూరై పెండింగ్ లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడ లో అమలు చేసే ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సందరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ది పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఒ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్లు ట్యాక్స్ రిబేట్ చంద్రబాబు బంపర్ ఆఫర్

విశాఖపట్టణం, నవంబర్ 13, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలోని నోవాటెల్ హోటల్లో జరిగిన ఇండియా-యూరప్ బిజినెస్ , ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్లో పెట్టుబడిదారులను ఆకర్షించేలా కీలక ప్రకటనలు చేశారు. 45 రోజుల్లోనే అన్ని క్లియరెన్స్లు మంజూరు చేసి త్వరిత ఉత్పత్తికి ప్రోత్సాహం అందిస్తామని ప్రకటించారు. యూరప్ దేశాల ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కల్యాణి, సీఐఐ జాతీయ అధ్యక్షుడు సంజీవ్ బజాజ్ వంటి ప్రముఖుల హాజరయ్యారు. ఏపీని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్గా మారుస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ ప్రాజెక్టు 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ను విశాఖలో ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు 2027 నాటికి ప్రారంభమవుతుందని, దీని ద్వారా 20 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇస్తూ ఇచ్చారు. సింగిల్ విండో సిస్టమ్ను మరింత బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. డిజిటల్ క్లియరెన్స్ పోర్టల్ ద్వారా రియల్ టైమ్ ట్రాకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఇ-ఆఫీస్, ఇ-సైన్ వంటి సాంకేతికతలతో బ్యూరోక్రసీని తగ్గిస్తున్నామని చెప్పారు. రెండు లక్షల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందని, 100 శాతం గ్రీన్ ఎనర్జీ సరఫరా చేస్తామని, 10 సంవత్సరాల వరకు ట్యాక్స్ రిబేట్స్ ఇస్తామని ప్రకటించారు. అఎఎ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో నేడు విశాఖపట్నంలో జరిగిన ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ

గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల లక్ష్యం పెట్టుకుందని, అందులో ఏపీ 160 గిగావాట్లు సాధిస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సోలార్, పవన, పంప్డ్ స్టోరేజ్ రంగాల్లో బలంగా ఉన్నామని, ప్రస్తుతం 92 గిగావాట్లు సాధించామని తెలిపారు. పోలవరం పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు 12 గిగావాట్లు, కాకినాడ, మచిలీపట్నం తీరంలో ఆఫ్షోర్ విండ్ ఫామ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటి మెగా ప్రాజెక్టులపై కూడా చంద్రబాబు వివరించారు. విశాఖ-అనకాపల్లి మధ్య 500 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని, శ్రీహరికోట సమీపంలో స్పేస్ సిటీని ఐఎస్ఆర్ఓతో కలిసి నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2026లో ప్రారంభమవుతుందని, ఐబీఎం, మైక్రోసాఫ్ట్లతో భాగస్వామ్యం ఏర్పడిందని చెప్పారు. 14 పోర్టుల అప్గ్రేడ్ కోసం రూ.30 వేల కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు.

యూరప్ నుంచి సుమారు రూ.18 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. జర్మనీ నుంచి ఆటోమొబైల్, రోబోటిక్స్ రంగాల్లో, నెదర్లాండ్స్ నుంచి స్మార్ట్ అగ్రికల్చర్, వాటర్ మేనేజ్మెంట్ రంగాల్లో, ఫ్రాన్స్ నుంచి ఏరోస్పేస్, రిన్యూవబుల్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఏపీలో 50 లక్షల మంది టెక్-స్కిల్డ్ యువత ఉన్నారని, వీరు కొత్త ఆవిష్కరణలకు బలమైన బేస్ అని చంద్రబాబు పేర్కొన్నారు. ఒక వేలకు పైగా ఐటీఐలు, 200 పాలిటెక్నిక్లతో స్కిల్ డెవలప్మెంట్ను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సులు ప్రవేశపెట్టినట్లు వివరించారు. సమ్మిట్లో పాల్గొన్న భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కల్యాణి ఏపీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పాలసీలను అభినందించారు. "మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తాం" అని హామీ ఇచ్చారు. సీఐఐ ప్రెసిడెంట్ 45 రోజుల క్లియరెన్స్ విధానాన్ని గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.

## అరకులోయలో భూ యాజమానికి తెలియకుండా అవకతవకలు తహసీల్దార్ విచారణకు ఆదేశాలు.




అరకులోయ అల్లూరి సీతారామరాజు జిల్లాఅరకులోయ మండలం సరభగూడ గ్రామానికి చెందిన కొర్ర మధు తండ్రి కొర్ర సూరన్న పేరున్న భూమి మరో వ్యక్తి పేరుకు మార్చారని, ఆరోపిస్తూ తహసీల్దార్ కు గురువారం ఫిర్యాదు చేశారు. భూ యాజమాని తెలిపిన వివరాల ప్రకారం,ఖాతా నెం 179 , సర్వే నెం 441జూ తాను భూమి విక్రయం చేయకపోయినా, తన పేరున ఉన్న రికార్డులు ఎవరో మార్పు చేసినట్లు గమనించినట్లు తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత భూమిపై పూర్తి సర్వే నిర్వహించి, స్థల స్థితి పరిశీలనతో పాటు పత్రాల పరిశీలన జరిపి నిజానిజాలు వెలికితీస్తాం అని తెలిపారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది త్వరలో ఆ భూమిని సందర్శించి సర్వే చేయనున్నట్లు తెలిపారు. భూమి యజమాని మాత్రం తక్షణమే తన పేరును రికార్డుల్లో తిరిగి చేర్చాలని,నకిలీ మార్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొర్ర మధు కోరారు.

# చంద్రబాబు క్రెడిట్ చోరీ స్కాం

విజయవాడ, నవంబర్ 13, ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో "క్రెడిట్ చోరీ స్కీం" నడుస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించకుండా..ఒక్కరికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకుండా? దీనికోసం ఒక్కపైసా కూడా ఖర్చుచేయకుండా? ఒక్కరికి ఒక్క ఇల్లుకూడా మంజూరు చేయకుండా? గత ప్రభుత్వం అంటే వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లోనే, వైయస్సార్సీపీ గతంలో శాంక్షన్ చేయించిన ఇళ్లను, మా ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్నవాటిని పట్టుకుని "ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలను కళ్లార్పకుండా, ఏ మాత్రం సిగ్గుపడకుండా, బల్లగుద్దీ మరీ చెప్తూ? ఆ క్రెడిట్ మాదేనంటూ మీరు చేస్తున్న క్రెడిట్ చోరీ స్కీం హేయంగా ఉందన్నారు. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు, నాటకాల రాయుడు అంటారు. మీరు ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా మీరు ఇవ్వలేదు. ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ మా హయాంలోనే కట్టించినవేవన్నారు. శ్లాబ్ కంటే కింద స్థాయిలో మరో 66,845 ఇళ్లు మా హయాంలో నిర్మాణంలోఉన్నవేనని గుర్తు చేశారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఇన్ని వాస్తవాలు కళ్ళముందే ఉన్నా? అసలు వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏమీ చేయనట్టుగా, మీరే అన్నీ చేసినట్టుగా పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్న మీ స్కీం చాలా హేయమని విమర్శించారు. మా హయాంలో 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించాం. 21.75 లక్షల ఇళ్లను శాంక్షన్ చేయించి?కోవిడ్లాంటి మహమ్మారి ద్వారా తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ 9 లక్షలకుపైగా ఇళ్లను మా హయాంలోనే పూర్తిచేసినా, అన్నీ మీరే చేశారన్నట్టుగా మీరు చెప్పడమే కాకుండా, మీ ఎల్లోమీడియా ద్వారా ప్రచారం చేయించుకుని, ఆ క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్న మీ స్కీం చాలా హేయమన్నారు. చంద్రబాబుగారూ? మీ కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న "క్రెడిట్ చోరీ స్కీం" చాలా బాగుంది. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించకుండా..

ఒక్కరికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకుండా? దీనికోసం ఒక్కపైసా కూడా ఖర్చుచేయకుండా?? మేము 31.19 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చి, అందులో 21.75లక్షల ఇళ్లు శాంక్షన్ చేయించి కట్టడం మొదలుపెట్టాం. మిగిలిన ఆ 10 లక్షల ఇళ్ల స్థలాల్లో పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చే కార్యక్రమానికి పూనుకోకుండా, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే కార్యక్రమం చేస్తున్న మీరు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీకి పాల్పడ్డం ఘోరమని.. ఒకరి కష్టాన్ని కొట్టేయడంలో, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, ఆ పేదల ఇళ్లస్థలాలను సైతం లాక్కునే ప్రయత్నం చేయడం, అసలు ఆ క్రెడిట్ చోరీలో మీకు మీరే సాటి అని మండిపడ్డారు.

# ఢిల్లీ పేలుళ్లు.. వెలుగులోకి విస్తుపోయే నిజాలు

న్యూఢిల్లీ నవంబర్ 13, (న్యూస్ పల్స్) ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు కేసులో కొత్త సీసీటీవీ ఫుటేజ్ బయటకు వచ్చింది, దీనిలో ఉగ్రవాది డాక్టర్ మహ్మద్ ఉమర్ నబీని బదర్పూర్ బోర్డర్ టోల్ ప్లాజా నుంచి ఢిల్లీలోకి ప్రవేశిస్తున్నట్లు స్పష్టంగా చూడవచ్చు. వీడియోలో ఉమర్ పదేపదే కెమెరా వైపు చూస్తున్నాడు. కారు వెనుక సీటులో ఒక పెద్ద బ్యాగ్ ఉంది. భద్రతా సంస్థల ప్రకారం, ఇదే తెల్లటి హ్యుందాయ్ ఐ20 (ఊఖీ 26 అఇ 7674) కారు తరువాత ఎర్రకోట సమీపంలో పేలుడుకు గురైంది.

బదర్పూర్ బోర్డర్ నుంచి ఢిల్లీలోకి ప్రవేశించిన ఉగ్రవాది ఉమర్

నవంబర్ 10 ఉదయం 8 గంటల 2 నిమిషాలకు ఉమర్ కారు బదర్పూర్ టోల్ ప్లాజా గుండా వెళు తున్నట్లు కనిపించింది. ఫుటేజ్లో కారు టోల్ బూత్లో ఆగుతుంది. ఉమర్ మాస్క్ ధరించి ఉన్నాడు. కెమెరా వైపు చాలాసార్లు చూస్తాడు. అతను టోల్ చెల్లించడానికి చేయి బయటకు తీస్తాడు, ఈ సమయంలో అతను చాలా అప్రమత్తంగా కనిపించాడు.

మసీదు, కన్నాట్ ప్లేస్లో తిరుగుతున్న ఉమర్ కనిపించాడు

విచారణలో పేలుడుకు కొన్ని గంటల ముందు ఉమర్ పాత ఢిల్లీలోని ఫైజ్-ఎ-ఇలాహి మసీదుకు వెళ్ళినట్లు తేలింది. ఇక్కడ అతను దాదాపు 10 నిమిషాలు ఉన్నాడు. కెమెరాలో అతని ముఖం స్పష్టంగా కనిపించింది. దీని తరువాత, నవంబర్ 10 మధ్యాహ్నం 2 గంటల 5 నిమిషాలకు ఉమర్ ఐ20 కారు కన్నాట్ ప్లేస్, ఔటర్ సర్కిల్లో కనిపించింది. ఈ ప్రదేశం పార్లమెంట్ భవనం నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉంది. పోలీసుల ప్రకారం, పేలుడుకు ముందు ఉమర్ ఈ కారుతో అనేక ప్రాంతాల్లో తిరిగాడు. అతను కొన్నిసార్లు మసీదుకు, కొన్నిసార్లు మార్కెట్కు, మరికొన్నిసార్లు పార్కింగ్ ఏరియాకు వెళ్ళాడు.

ఎర్రకోట పార్కింగ్ వీడియో

పేలుడుకు కొద్దిసేపటి ముందు ఫుటేజ్ ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో ఉంది. సాయంత్రం 6 గంటల 22 నిమిషాలకు కారు పార్కింగ్ టోల్ బూత్లో క్యూలో ఉంది. ఉమర్ కిటికీలోంచి చేయి తీసి పార్కింగ్ స్లిప్ తీసుకున్నాడు. వీడియో నుంచి అతను ఎవరికీ అనుమానం రాకుండా ఉండటానికి పూర్తిగా సాధారణంగా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

అత్యంత భయంకరమైన ఫుటేజ్ ఎర్రకోట మెట్రో స్టేషన్ సిగ్నల్ నుంచి వచ్చింది. సాయంత్రం 6 గంటల 51 నిమిషాలకు సిగ్నల్ గ్రీన్ కాగానే ఐ20 కారులో పెద్ద పేలుడు జరిగింది. మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల కార్లు దెబ్బతిన్నాయి. ఈ పేలుడులో 12 మంది మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. పేలుడు కారణంగా సమీపంలోని సీసీటీవీ కెమెరాలు కూడా ధ్వంసమయ్యాయి

ఆఓఆ నివేదిక ఉమర్ మరణానికి రుజువును నిర్ధారించింది

పేలుడు తరువాత కారు శిధిలాల నుండి ఉమర్ దంతాలు, ఎముకలు, రక్తం మరకలున్న బట్టలు మరియు కాలి భాగాలు లభించాయి. విచారణలో, వాటి ఆఓఆ అతని తల్లి నమూనాతో సరిపోయింది, పేలుడు సమయంలో ఉమర్ కారులో ఉన్నాడని ఇది నిర్ధారించింది.

సీసీటీవీలో ఐదుసార్లు కనిపించిన ఉమర్

విచారణలో పేలుడుకు ముందు ఉమర్ కనీసం ఐదుసార్లు సీసీటీవీ కెమెరాలలో కనిపించినట్లు తేలింది, కాని ఆ సమయంలో ఏజెన్సీకి అతనిపై అనుమానం రాలేదు. అతను ఢిల్లీ వీధుల్లో నిర్భయంగా తిరిగాడు. అతను మసీదుకు వెళ్ళాడు, కన్నాట్ ప్లేస్కు చేరుకున్నాడు మరియు చివరకు ఎర్రకోట పార్కింగ్లో మూడు గంటలు కూర్చున్నాడు.

## సీఐఐ సదస్సుకు ముస్తాబయిన విశాఖ

విశాఖపట్నం సీఐఐ సదస్సు నేపథ్యంలో విశాఖ సాగరతీరం ముస్తాబు అయింది. నగరంలోని ప్రధాన రహదారులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కూడళ్లను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సదస్సుకు దాదా పు 40 దేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు అంచనాలు ఉన్నాయి. గవర్నర్తో పాటు ఉప రాష్ట్రపతి కూడా ఈ సదస్సుకు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. సదస్సులో భాగంగా భాగంగా మూడు రోజుల పాటు చర్చలు, సమావేశాలతో ముఖ్య మంత్రి చంద్రబాబు తీరిక లేకుండా పనిచేయనున్నారు.

## అమ్మవారి విగ్రహం ధ్వంసం

మేడ్చల్ దుండిగల్ పియస్ పరిధిలోని బహదూర్ పల్లి లో దారుణం జరిగింది. బహదూర్ పల్లిలో గల నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. గుడి హుండీ లోని నగదు తో పాటు అమ్మవారి చీరల అపహరణ..నల్లపోచమ్మ తల్లి ఆభరణాలు రోల్డ్ గోల్డ్ అని గ్రహించి గుడి బయటే పడేసారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు!

**పారదర్శకమైన పాలనతోనే గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ భారీ పెట్టుబడులు**

**అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం**

**మరికొన్ని ఐటి జెయింట్స్ త్వరలో విశాఖపట్నానికి రాక**

**ఈనెలాఖరుకే గూగుల్ ఎఐ హబ్ కు శంకుస్థాపన చేస్తాం**

**$1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతాం**

**విశాఖలో 30వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ భూమిపూజ**



విశాఖపట్నం: కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ తమ %ఖాణ% 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ. 1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్ కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ను కేవలం జూమ్ కాల్ తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి గారు వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం.

**విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి**

టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప,చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం.

**మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానం**

విశాఖపట్నం మా మనసుకు మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాసరావు మొదటిస్థానం, గంటా శ్రీనివాసరావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2). నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలో ఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలో ఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమో అంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్ కు ఇప్పుడు అత్యుత్తమ నాయకత్వం ఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం**

విశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నోమార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్ లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్ లో ఉన్నాయి. ఫైళ్లను జెట్ స్పీడ్ తో క్లియర్ చేయడం మా ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ మెరుపువేగంతో పనిచేస్తున్నారు. 2026 జూన్ నాటకి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి...అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఎపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మా లక్ష్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ మంత్రిగా అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైయెంట్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది.



**20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదు**

మన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. iSpace Software Solutions , Tech Tammina సంస్థలకు కొద్దరోజుల క్రితం భూమి కేటాయించాం. వారు మనపై విశ్వాసంతో, ధైర్యంగా తమ శంకుస్థాపనకు ముందుకొచ్చారు. ఇది పరిశ్రమదారులు మన పాలనపై ఉంచిన నమ్మకాన్ని, ఆంధ్రప్రదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను సూచిస్తుంది.

**మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం**

ప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ %-% చురుకైన, అద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని %ూ×% క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, %×ు% హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మేం ఈరోజు చేసింది కేవలం సాధారణ శంకుస్థాపనలు కాదు, ఆంధ్రప్రదేశ్ యొక్క డిజిటల్, %×ు% భవిష్యత్తుకి అంకురార్పణ. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీ కి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా నమ్మకాన్ని కల్పిస్తున్నాం. ఇది ఆంధ్రప్రదేశ్ దూరదృష్టికి నిదర్శనం. ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్ధమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి చైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి

## అటవీ భూములను ఆక్రమిస్తే సహించేది లేదు

తిరుపతి, నవంబర్ 13, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చిత్తూరు జిల్లాలోని మంగళంపేట అటవీ ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కుటుంబ సభ్యుల అక్రమ భూమి ఆక్రమణలను బహిర్గతం చేసే సంచలనాత్మక వీడియోను విడుదల చేశారు. రక్షిత అటవీ భూముల్లో 76.74 ఎకరాలు ఆక్రమించుకుని, వాటిపై అక్రమ కట్టడాలు నిర్మించారని, రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఇటీవల ఏరియల్ సర్వేలో స్వయంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించి వీడియోలు తీశారు. విజిలెన్స్ విభాగం నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు జిల్లా తూర్పు కనుమలలోని మంగళంపేట రక్షిత అటవీ ప్రాంతంలో జరిగిన ప్రత్యేక ఏరియల్ సర్వేలో ఈ ఆక్రమణలు వెలుగులోకి వచ్చాయి. పవన్ కల్యాణ్ తన తాజా తిరుపతి పర్యటన సందర్భంగా హెలికాప్టర్‌లో ఈ ప్రాంతాన్ని సందర్శించి, భూమి ఆక్రమణలను డాక్యుమెంట్ చేశారు. వీడియోల్లో కనిపించే దృశ్యాల ప్రకారం, అటవీ మధ్యలో గెస్ట్ హౌస్‌లు, ఇతర అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఈ భూములు పెద్దిరెడ్డి కుటుంబానికి చెందిన వారసత్వ ఆస్తులుగా అధికార దుర్వినియోగంతో రికార్డు మార్చారని ఆయన ఆరోపించారు. అటవీ భూములు మన పర్యావరణానికి, భవిష్యత్తుకు అమూల్యమైనవి. వీటిని రాజకీయ నేతలు ఆక్రమించుకోవడం అనేది తీవ్రమైన నేరం అని పవన్ స్పష్టం చేశారు. ఈ ఆక్రమణలు వైసీపీ పాలిత దశలో జరిగాయని, తమ ప్రభుత్వం ఇటువంటి అక్రమాలను సహించదని స్పష్టం చేశారు. అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో, విజిలెన్స్ టీమ్‌లు తక్షణ చర్యలు తీసుకోవాలని, భూములు తిరిగి పొంది చట్టపరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అటవీ, రెవెన్యూ, విజిలెన్స్ శాఖల అధికారులు తక్షణమే ఫీల్డ్ సర్వే చేపట్టనున్నారు. ఆక్రమిత భూములు తిరిగి పొందడానికి, అక్రమ నిర్మాణాలు కూల్చివేయడానికి చట్టపరమైన చర్యలు తీసుకునేలా ప్లాన్. ఇది ఆంధ్రప్రదేశ్‌లో అటవీ భూముల ఆక్రమణలపై మొదటి పెద్ద చర్యల్లో ఒకటిగా మారనుంది. అయితే ఇవి తప్పుడు ఆరోపణలనీ నిరాధారమని పెద్దిరెడ్డి కుటుంబం చెబుతోంది

## సౌకర్యాలు లేకుండా ధరలు పెంచుతారా బండి ఆగ్రహం

కరీంనగర్, నవంబర్ 13, కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవా రుసుంను భారీగా పెంచడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాల్లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సౌకర్యాల మీద దృష్టి సారించాల్సిన అధికారులు, వాటిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుం పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్ మాట్లాడుతూ కొండగట్టులో ఆర్జిత సేవా రుసుం పెంపుపై అసహనం వ్యక్తం చేశారు. “కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాల్లేవు. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ టైంలో కనీస సౌకర్యాలపై దృష్టి సారించకుండా అడ్డగోలుగా ఆర్జిత సేవా రుసుంను పెంచడమేంటి?”అని ప్రశ్నించారు. తక్షణమే ఆర్జిత సేవా రుసుంను తగ్గించాలని సూచించారు. అట్లాగే కొండగట్టు దేవస్థానంలో కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బందులను తొలగించాలని కోరారు.

## పంజాబ్ లో బయట పడ్డ మరో కుట్ర

ఛండీఘడ్ నవంబర్ 13, (న్యూస్ పల్స్) పంజాబ్ పోలీసులు భారీ విజయాన్ని సాధించారు. లూథియానా కమిషనరేట్ పోలీసులు ఐఎస్ఐ-పాకిస్తాన్ మద్దతుతో గ్రెనేడ్ దాడి మాడ్యూల్‌ను ఛేదించారు. ఈ కేసులో 10 మంది కీలక కార్యకర్తలను అరెస్టు చేశారు. వీరంతా విదేశాల్లోని హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపారు. పంజాబ్ పోలీస్ డిజిపి ట్వీట్ చేయడం ద్వారా ఈ ప్రధాన విజయం గురించి సమాచారం ఇచ్చారు.పంజాబ్ శాంతికి భంగం కలిగించేందుకు పథకం పన్నినట్లు లూథియానా పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన నిందితులు మలేషియాలో ఉన్న ముగ్గురు ఆపరేటర్ల ద్వారా పాకిస్తాన్‌లోని హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ హ్యాండ్లర్లు వారికి హ్యాండ్ గ్రెనేడ్‌ను తీసుకొని డెలివరీ చేసే పనిని అప్పగించారు. ఈ వ్యక్తులు రద్దీగా ఉండే ప్రదేశంలో గ్రెనేడ్ దాడి చేయడమే హ్యాండ్లర్ల లక్ష్యం. ఇది రాష్ట్రంలో అశాంతిని సృష్టించేందుకు ప్లాన్ చేసినట్లు లూథియానా పోలీసులు తెలిపారు.ఇందుకు సంబంధించి పంజాబ్ డీజీపీ ట్వీట్ చేశారు. ఒక ప్రధాన పురోగతిలో భాగంగా, లూథియానా కమిషనరేట్ పోలీసులు ఎాఎ-పాకిస్తాన్ మద్దతుగల గ్రెనేడ్ దాడి మాడ్యూల్‌ను ఛేదించి, విదేశీ హ్యాండ్లర్ల 10 మంది కార్యకర్తలను అరెస్టు చేశారని ఆయన అన్నారు. నిందితులు మలేషియాలో ఉన్న ముగ్గురు హ్యాండ్లర్ల ద్వారా పాకిస్తాన్‌కు చెందిన హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపి హ్యాండ్ గ్రెనేడ్ల పికప్, డెలివరీని సమన్వయం చేసుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ప్రాంతంలో గ్రెనేడ్ దాడి చేసే పనిని హ్యాండ్లర్లు వారికి అప్పగించారు.బుధవారం (నవంబర్ 11 ) తెల్లవారుజామున, పంజాబ్ పోలీసుల యాంటీ-గ్యాంగ్‌స్టర్ టాస్క్ ఫోర్స్ (ఒఉఈ), బటాలా పోలీసుల సహకారంతో, ఒక పెద్ద ఆపరేషన్ ప్రారంభించింది. జగ్గు భగవాన్‌పురియా గ్యాంగ్‌లో చురుకైన సభ్యుడు గుర్లోవ్ సింగ్ అలియాస్ లవ్ రంధవాను అరెస్టు చేసింది. గుర్లోవ్ బటాలా నివాసి. అతని నుండి రెండు అధునాతన పిస్టళ్లు, మూడు మ్యాగజైన్‌లు, పదహారు లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. రెండు పోలీసు బృందాల ఉమ్మడి ప్రయత్నాలతో ఈ ఆపరేషన్ జరిగింది. పంజాబ్ పోలీసులు తమ సోషల్ మీడియా హ్యాండిల్‌లో ఈ చర్య గురించి సమాచారం అందించారు.పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో అనేక ముఖ్యమైన విషయాలు వెల్లడయ్యాయి. గుర్లోవ్ సింగ్ విదేశాల్లో ఉంటున్న తన హ్యాండ్లర్ అమృత్ దలం ఆదేశాల మేరకు వ్యవహరించేవాడు. అమృత్ దలం అతనికి సూచనలు అందించాడు. అతని ఆదేశాల మేరకు నేర కార్యకలాపాలకు పాల్పడ్డాడు. గుర్లోవ్‌కు సుదీర్ఘ నేర చరిత్ర ఉందని, అతనిపై అనేక కేసులు నమోదయ్యాయని కూడా పోలీసులు తెలిపారు. వీటిలో ఆయుధ చట్టం ఉల్లంఘన, దొంగతనం, దోపిడీ వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి.

## ఒక్కరోజే రూ. 3 వేలు పెరిగిన బంగారం ధర, రూ.10 వేలు పెరిగిన వెండి

ముంబై నవంబర్ 13, (న్యూస్ పల్స్) బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులో రూ. 3 వేలకు పైగా పెరిగి రూ. 1,31,500కు చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,17,000 పైన పలుకుతోంది. కిలో వెండి ధర ఒక్కరోజులో రూ. 10 వేలకు పైగా పెరిగి రూ. 1,71,300కు చేరుకుంది. ఇటీవలి కాలంలో దాదాపు స్థిరంగా ఉన్న బంగారం ధరలు, తాజాగా మరోసారి పెరుగుతూ ఉండడం గమనార్హం.అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,200 డాలర్లను దాటి 4,218 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ఔన్సు ధర 54.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది.అమెరికా చరిత్రలో అత్యధిక కాలం పాటు కొనసాగిన ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో ఆర్థిక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. ముఖ్యంగా ఆర్థిక గణాంకాలు వెలువడటంతో ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం ఉంది. ఈ కారణంగానే బంగారం ధరలు పెరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన పి.ఎస్.కె ఫౌండేషన్

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ

పి ఎస్ కే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం నిరుపేద కుటుంబాల ఆదుకోవడమే

పి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 13**కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం లో జమ్మికుంట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పేరుపై పి ఎస్ కే ఫౌండేషన్ ని స్థాపించి ఎంతోమంది నిరుపేద కుటుంబాల ఆకలిని తీరుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను జమ్మికుంట పట్టణంలో చేస్తున్నారు పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పాత్రికేయులతో మాట్లాడుతూ మా నాన్న పేరు పై ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఆ ఫౌండేషన్ లో మా నాన్న జన్మదినం సందర్భంగా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఎంతోమంది పేద ప్రజల కడుపు నింపుతూ సామాన్య నిరుపేద కుటుంబాల విద్యార్థులకు అవసరమైన బ్యాగులు బుక్స్ అందిస్తూ సేవలు చేయడం చాలా ఆనందంగా ఉందని గురువారం రోజున జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట టౌన్ ఎస్ఐ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషమని ఇకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు మా పి ఎస్ కే ఫౌండేషన్ ద్వారా చేస్తామని నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంప్రదించాలని తెలిపారు. ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడం జరిగిందని ఇంకా ముందు ముందు పిఎస్ కే ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న నాయకులు మరియు వ్యాపారవేత్తలు ఉద్యోగస్తులు మా పి ఎస్ కే ఫౌండేషన్ లో పాలు పంచుకోవాలని మీడియా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ కే ఫౌండేషన్ టీం సభ్యులు మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమతి లేని క్లినిక్ మూసివేత



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజబలం ప్రతినిధి నవంబర్ 13** జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం రోజున డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు హుజురాబాద్ ఆకస్మికగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ లో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నటువంటి క్లినిక్ ను మూసివేశారు. చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని క్లినిక్ నడుపుతున్న వ్యక్తికి సూచించారు,ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకోవాలని అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రాజు సబ్ యూనిట్ ఆఫీసర్, సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

## బర్కత్ పురా లో విద్యార్థులతో కలిసి ఆర్ కృష్ణయ్య భారి ర్యాలీ



**హైదరాబాద్ నవంబర్ 13 ప్రజాబలం ప్రతినిధి:** స్థానిక సంస్థల్లో బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బిసి జేఏసీ చైర్మెన్ , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ లతోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ... హైదరాబాద్ బర్కత్ పురా లో విద్యార్థులతో కలిసి ఆర్ కృష్ణయ్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం కుల గణన చేపట్టి , చట్టసభలో బిల్లు ఆమోదించిన గవర్నర్ కు పంపించారని గుర్తు చేశారు. అందువల్ల ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు ఉండవన్నారు. హైకోర్టులో రిజర్వేషన్ల బిల్లు పై ప్రభుత్వం సమర్థవంతమైన న్యాయవాదులను పెట్టి , వాదించాలని కోరారు. 42 శాతం రిజర్వేషలపై న్యాయస్థానంలో గెలుస్తారని ఆర్ కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నీల వెంకటేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపిలోకి రెన్యూ క్యాప్

విశాఖపట్టణం, నవంబర్ 13, విశాఖ వేదికగా శుక్రవారం నుంచి జరిగే అఎఎ భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశానికి పారిశ్రామిక దిగ్గజాలు వస్తున్నారు. ఇప్పటికే పలువురితో ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ మాట్లాడి వారిని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అభ్యర్థించిన కంపెనీల్లో గతంలో వెళ్లిపోయిన కంపెనీలు కూడా ఉన్నాయి. ఐదేళ్ల పాలనలో ఇబ్బంది పడి వెళ్లిపోయిన వారిని కూడా ప్రభుత్వం మరోసారి రిక్వస్ట్ చేసింది. దీంతో వారు కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అలాంటి కంపెనీల్లో ఒకటి రెన్యూ సోలార్ కంపెనీ. ఈసారి భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు ఈ కంపనీ సిద్ధమైనట్టు లోకేష్ ప్రకటించారు. బుధవారం సాయంత్రం మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేస్తూ కీలకమైన ప్రకటన గురువారం ఉదయం 9 గంటలకు ఉంటుందని వెల్లడించారు. గతంలో రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయిన కంపెనీ ఈసారి మరింత పెట్టుబడితో తిరిగి వస్తుందని తెలిపారు. ఆయన ప్రకటన తర్వాత చాలా మంది ఆలోచించారు. అలాంటి కంపెనీ ఏమై ఉంటుందని బుర్రలు బద్ద కొట్టుకున్నారు. ఆ విషయాన్ని నారా లోకేష్ గురువారం ఉదయం 9 గంటలకు ప్రకటించారు. ఈసారి 82వేల కోట్ల పెట్టుబడితో రెన్యూ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టబోతోందని తెలిపారు.

నారా లోకేష్ ఎక్స్ వేదికగా ఈ సంస్థ పెట్టుబడులు గురించి ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఏం ఉందంటే" ఆంధ్రప్రదేశ్ నుంచి వైదొలిగిన 5 సంవత్సరాలు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం రెన్యువబుల్ ఎనర్జీ వాల్యూ సప్లైపై ఖీవనివలి పూర్తిగా పెట్టుబడి పెడుతోందని ప్రకటించడం నాకు గర్వకారణం. రూ. 82,000 కోట్ల పెట్టుబడితో, ఖీవనివలి సోలార్ ఇంగోట్, వేఫర్ తయారీ, ప్రాజెక్ట్ అభివృద్ధి వరకు, గ్రీన్ హైడ్రోజన్, అణువుల వరకు హై టెక్నాలజీ రంగాలలో పెట్టుబడి పెడుతుంది. వైజాగ్‌లో జరిగే అఎఎ భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశానికి సుమిత్ సిన్హా, ఖీవఔవలిఅనీతీజూ బృందాన్ని వస్తోంది. వారికి నేను స్వాగతిస్తున్నాను." అని వెల్లడించారు.

# సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మాత్రమే కాదు జిల్లాకు మంత్రి మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాదు ప్రజాబలం ప్రతినిధి:** నిజామాబాదు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సన్మాన సభలో టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

నిజామాబాద్ జిల్లాకు అనుభవ పూర్వకంగా ఆలోచనపరంగా సుదర్శన్ రెడ్డి పాత్ర పెద్దన్న

ప్రజల సమస్యలను సొంత సమస్యగా సుదర్శన్ రెడ్డి భావిస్తారు

సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మాత్రమే కాదు జిల్లాకు మంత్రి

ఏదైనా పని మొదలు పెడితే అకుంఠిత దీక్ష,పట్టుదలతో సుదర్శన్ రెడ్డి పూర్తి చేస్తారు

సుదర్శన్ రెడ్డి వ్యాపారం, రాజకీయం పరంగా రాణించారు

జిల్లాకు మెడికల్ కాలేజ్ రావడంలో సుదర్శన్ రెడ్డి పాత్ర కీలకం

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా జిల్లాకు 21,22 పాళ్లు ప్యాకేజీలు తీసుకురావడంలో సుదర్శన్ రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు

కెనాల్ ఆధునికరణ, నిధులు తీసుకువచ్చిన ఘనత వారిదే

ప్రాజెక్టుల ప్యాకేజీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అటకెక్కించింది

కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష ఇరవై వేల కోట్ల ప్రజాధనాన్ని గోదావరి నదిలో పోసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది

ప్రజాధనాన్ని కేసీఆర్ దుర్వినియోగం చేశారు

ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం చరిత్రాత్మకం

15 మాసాల్లో 21 వేల్ కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుంది

పిసిసి అధ్యక్షుడిగా జిల్లాకు 35 ఏళ్ల ఇంజనీరింగ్ కళాశాల నిరీక్షణకు ఏడాదిలో మంజూరు చేపించి తెరదించా

అగ్రికల్చర్ కళాశాల యూనివర్సిటీలో ఏర్పాటు కాబోతోంది

కరీంనగర్ ధర్మపురి,కొండగట్టు, వేములవాడ, లింబాద్రి గుట్ట నుంచి బాసర వరకు 350 కోట్లతో రోడ్డు మంజూరు అయింది

కరీంనగర్ నుంచి నిజామాబాద్ వరకు రోడ్డు సదుపాయం త్వరలో అందించబోతున్నాం

ఈ రోజే భీమ్గల్ లింబాద్రి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో టూరిజం గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు 4 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారిసేసింది

## 42% వచ్చినంతవరకు అన్ని బీసీ, కుల సంఘాల నాయకులు కలిసి పోరాడాలి

## –బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ సంఘాల జేఏసీ, అఖిలపక్ష నేతల వెల్లడి




**హైదరాబాద్ నవంబర్ 13 ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు పెంచాలని, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాజ్యాంగాన్ని సవరించాలని ప్రధాన డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ధర్మపోరాటం దీక్షలు జరగగా అందులో భాగంగా ఇంద్ర పార్క్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్షను నిర్వహించారు. బీసీ జేఏసీ కోఆర్డినేటర్ లు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షకు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జజుల జుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం మాట్లాడుతూ 42% వచ్చినంతవరకు అన్ని కుల సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు అందరము కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘ నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు అలాగే నాయకులు మధు యాష్ కి,మధుసూదన చారి , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కోదండరాం తదితర నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సమావేశంలో కర్ణ కంటి నరసింహ చారి, రాష్ట్ర కార్యదర్శి సుంకాపు సత్యనారాయణ, జైంట్ సెక్రెటరీ నరసింహ చారి, సుజాత చారి, శ్రీనివాసచారి,వాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మరి కాసేపట్లో జూబ్లీహిల్స్ కౌంటింగ్..

# 58 మంది అభ్యర్థుల కోసం 42 టేబుళ్లు

హైదరాబాద్, నవంబర్ 13, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ 48.49 శాతంగా నమోదైంది. అత్యధికంగా రహ్మత్‌నగర్, బోరబండ డివిజన్లు పోలింగ్‌లో కీలకంగా మారాయి. శుక్రవారం, నవంబర్ 14) ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో ఈ కౌంటింగ్ జరుగుతుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి.. ఆ తర్వాత 407 కేంద్రాల ఓట్లను 10 రౌండ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 58 మంది అభ్యర్థుల కోసం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. కేంద్రం వద్ద పటిష్ట భద్రత, 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ మొత్తంగా 48.49 శాతం నమోదు చేసుకుంది. ఈ తక్కువ పోలింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలే గెలుపు గుర్రాన్ని నిర్ణయించబోతున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పోలింగ్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. మొత్తం 407 కేంద్రాలలో 34 కేంద్రాల్లో 60 శాతానికిపైగా.. 192 కేంద్రాల్లో 50 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రాల్లోనే అధిక ఓటర్లు ఉండటం వల్ల, ఇక్కడ ఎక్కువ ఓట్లు సాధించిన పార్టీనే విజయాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గణాంకాల ప్రకారం.. అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలు ఇలా ఉన్నాయి. రహ్మత్‌నగర్ డివిజన్ లో .. ఇక్కడి 73 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది. ఈ డివిజన్‌లోని 15 కేంద్రాల్లో 60 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం కీలకం. బోరబండ డివిజన్ లో.. 47 కేంద్రాలు 50 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు చేశాయి, 13 కేంద్రాల్లో 60 శాతం దాటింది. ఎర్రగడ్డలో 30 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ.. 3 కేంద్రాల్లో 60 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది. దీనికి విరుద్ధంగా.. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలోని కాలనీ ప్రాంతాలు, ముఖ్యంగా ధనిక వర్గాలు నివసించే ప్రాంతాలు అత్యల్పంగా ఓటు వేశాయి. ఉదాహరణకు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటేసిన 217వ కేంద్రంలో అత్యల్పంగా 28.61 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఇక్కడ పోలీసులు, అద్దెకు ఉండే ఓటర్లు నివాసాలు మారడం వల్ల ఓటింగ్ తగ్గింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓటేసిన 290వ కేంద్రంలో 32.82 శాతం, భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డి ఓటేసిన 301వ కేంద్రంలో 41.86 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా బోరబండ రాజ్‌నగర్లోని 334వ కేంద్రంలో 72.78 శాతం పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేకుండా, ఈ గణాంకాల ఆధారంగానే అభ్యర్థులు గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు. ఓట్ల లెక్కింపు రేపు (శుక్రవారం, నవంబర్ 14) ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో కౌంటింగ్ జరుగుతుంది. మొదట ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లను లెక్కించడం ప్రారంభిస్తారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపునకు, బరిలో ఉన్న 58 మంది అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం లెక్కింపు 10 రౌండ్లలో పూర్తి కానుంది. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌తో పాటు మీడియా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శిస్తారు. లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 250 మంది పోలీసులు, 15 ప్లాటూన్ల సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

## సింగూర్ డ్యాం కు తక్షణ మరమ్మతులు అవసరం

### ప్రాజెక్టు భద్రతపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరిక



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా, బాగా రెడ్డి సింగూరు ప్రాజెక్టు, ప్రస్తుతం ప్రమాద స్థితిలో ఉందని, జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్ డి ఎస్ ఏ) స్పష్టం చేసింది, ప్రాజెక్టు డ్యాం భద్రతపై, ఆందోళన వ్యక్తం చేసిన ఆ సంస్థ సదరన్ రీజన్ డైరెక్టర్, నీటిపారుదల శాఖ ప్రధాన ఇంజనీర్, (ఈ ఎన్ సి )కు అత్యవసర లేఖ రాశారు, ఎటువంటి జాప్యం లేకుండా, మరమత్తు పనులు ప్రారంభించేలా ఆదేశించారు, ఇటీవల నెలలో నీటిమట్టం పెరగడంతో, సింగూరులో నీటి నిలువలు,117, టీఎంసీలకు చేరి, రికార్డు స్థాయికి చేరాయి, ఆ భారీ నింపుబడి సమయంలో, డ్యాం మట్టికట్ట, రివిట్మెంట్, పార్ పేట్, గోడలు పలు ప్రాంతాల్లో దెబ్బతిన్నట్టు, నివేదికలు సూచిస్తున్నాయి, మట్టి కట్ట పైన కూడా చీలికలు, గీతలు ఉన్నాయని అధికారులు, గుర్తించారు, డ్యాం దిగువన ఉన్న మంజీరా, నిజాంసాగర్,,ప్రాజెక్టుల భద్రతను, పరిగణలోకి తీసుకుంటే, సింగూర్ డ్యాం పనులు అత్యంత కీలకమని, (ఎన్డీఎస్ఏ )సూచించింది, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో, తక్షణ చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించింది, సాంకేతికంగా సింగూరు ప్రాజెక్టు, డిజైన్ ప్రకారం, రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం, ప్రాజెక్టు అధికారులు తెలిపారు,( ఎఫ్ ఆర్ ఎల్ ) 523.600, మీటర్లకే పరిమితమై ఉండాలి,



అయితే 2017, అక్టోబర్ 30 న, జారీ చేసిన జీవో నెంబర్ 685, ప్రకారం, మిషన్ భగీరథ అవసరాల కోసం, కనీస నీటిమట్టాన్ని 520.50, మీటర్లకు నిర్ణయించారు, తదుపరి సంవత్సరాల్లో మాత్రం, ఈ పరిమితిని మించి,522, మీటర్ల వరకు నీటిమట్టం కొనసాగించారని, లేక లో ప్రస్తావన ఉంది, ప్రస్తుతం డ్యాం పరిస్థితి, సవాల్ సృష్టిస్తోందని, మట్టి కట్ట బలోపేతం, రివిట్మెంట్ పునర్నిర్మాణం, చేపట్టకపోతే, విపరీత పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని, నిపుణులు హెచ్చరిస్తున్నారు....

## జోగిపేటలో కంట్లో కారం చల్లి ఇంట్లో ప్రవేశించి బంగారం చోరీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ మండల కేంద్రమైన జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని, 14వ వార్డులో బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో, గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ప్రవేశించి, సదాశివగౌడ్, అత్త అయినటువంటి, మానెమ్మ, కంట్లో కారంపొడి చల్లి, ఒంటిపై ఉన్న, దాదాపు 5, లక్షల రూపాయల విలువైన, నాలుగు తులాల బంగారు నగలు,దొంగిలించుకుపోయిన, సంఘటన జరిగింది, వెంటనే చుట్టుపక్కల వాళ్ళు, దొంగలను గుర్తుపట్టడానికి ప్రయత్నించిన, వారు కనిపించకపోవడంతో, ఆ ప్రాంతవాసులు జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు జరుపుతున్నట్లు

## పుష్పాలంకరణవేడుకలోపాల్గొన్న మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు శీలం పుల్లయ్య మనవరాళ్లు చి రిత్విక పుష్పాలంకరణ లిఖిత్ రోషన్ ల పంచ కట్టు వేడుక ఖమ్మంలో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షింతలు వేసి దగ్గరికి తీసుకుని ఆశీర్వదించారు కరోనా సంక్షోభ సమయంలోవారి కన్న తండ్రి శీలం ముత్తారావు కేవలం 27 సంవత్సరాల వయసులో మరణించడం చాలా విషాదకరమని, అయినా పిల్లలు ధైర్యంతో పాఠశాలకు వెళ్లి ఉన్నతంగా ప్రథమ శ్రేణిలో చదవటం చాలా గొప్ప విషయమని, ఇలాంటి పిల్లలను భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నన్ను అడగమని, తప్పకుండా సహాయం చేస్తానని వారి తల్లి అపర్ణ కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ నాయకులు ఎస్.కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున చల్ల మల్లయ్య, దేరంగుల తిరపయ్య చల్ల పెద్ద మల్లయ్య, శీలం జమాలు చొప్పరి వెంకన్న బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్ కేసును 24 గంటల్లోపే చేదించిన పోలీసులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట లోని సత్యసాయి నగర్ లో జరిగిన, చైన్ స్నాచింగ్ కేసును 24 గంటల లోపే చేపించిన పోలీసులు, నిన్న బుధవారం మధ్యాహ్నం శంకరంపేట మానెమ్మ,అనే వృద్ధురాలి, కంట్లో కారం కొట్టి నాలుగు తులాల పుస్తెలతాడు దొంగిలించిన విషయం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసుల దర్యాప్తులో భాగంగా, బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద, సీసీ కెమెరాల ఆధారంగా, జనుముల నవీన్ ను అరెస్టు చేసిన జోగిపేట పోలీసులు, జోగిపేట పోలీస్ స్టేషన్ సిఐ కార్యాలయంలో సీఐ,అనిల్ కుమార్, చైన్ స్నాచింగ్ వివరాలు వెల్లడించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, దర్యాప్తు చేసి, నవీన్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు, జోగిపేట సిఐ అనిల్ కుమార్ వివరించారు....

## విద్యార్థులు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి:

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 13:** సైబర్ నేరాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం పలు కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ డా. వినోద్ జాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ అయేషా బేగం, టీచర్స్ వికాస్, అంబికా, నాగార్జున మరియు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల జాగ్రత్త:

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. దాదాపు 80 శాతం సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. 'ఈజీ మనీ' అనేది మోసంగా గుర్తించాలని, అలాగే 'డిజిటల్ అరెస్టు' అనేది ఉండదని స్పష్టం చేశారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.

ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు.. ఆన్లైన్లో అపరిచితులకు దూరంగా ఉండాలి, ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు లేదా ఇతర వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ (ఓటీపీ) అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు. బ్యాంకుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి సరిచూసుకోవాలి. బ్యాంకు అధికారులు ఎవరూ ఫోన్లో ఖాతా వివరాలు అడగరని ఆయన తెలియజేశారు.

మాదకద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి:

మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని సీఐ నర్సింహా రాజు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పవాళ్లను చేయాలని ఆశిస్తే, కొంతమంది యువత డ్రగ్స్కు అలవాటుపడుతున్నారని తెలిపారు.

ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు.

## ఆర్టీసీ ఉద్యోగి కుమారుడు ఆర్టీఓ గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వదిలి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గ్రూప్ 1 కి




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)** ఖమ్మం సాధారణ మధ్యతరగతి కుటుంబలో జన్మించిన ధర్మపురి జగదీష్ కష్టపడి చదివి గ్రూప్ వన్ అధికారిగా ఎంపికై ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మారుమూల గ్రామానికి చెందిన ధర్మపురి జగదీష్ అమ్మా గృహిణి గా నాన్న మహబూబాబాద్ జిల్లాలో కండక్టర్ గా నిర్వర్తిస్తున్నారు. అమ్మ నాన్న వెంకటేశ్వర్లు లక్ష్మి కష్టాన్ని చూస్తూ పెరగడంతో ఎప్పటికైనా ఉన్నత స్థాయికి చేరాలన్న కోరిక చిన్న తనంలోనే బలంగా నాటుకుపోయింది ఈ క్రమంలో అవాంతరాలు ఆటంకాలు ఏర్పడినా వెనక్కి తగ్గలేదు ఆత్మవిశ్వాసం వీడకుండా చదివి కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక మరియు ఉన్నత విద్య స్థానిక పాఠశాలల్లో అభ్యసించి ఇంటర్ వరంగల్ లో పూర్తిచేసి బిటెక్ (మెకానికల్) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 2010 సంవత్సరంలో పూర్తి చేశారు అనంతరం కేంద్ర ప్రభుత్వ రంగం బిహెచ్ఇఎల్ లో మేనేజర్ గా ఎంపికై 15 సంవత్సరాలు పనిచేసి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో టిఎస్పిఎస్సి గ్రూప్ వన్ కు కష్టపడి చదివాడు ఆర్డిఓ కావాలనుకున్న ఆర్టీవో గా ఎంపికైనాడు తన తండ్రి ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తే కష్టపడి చదివించాడు. ఉన్నత స్థాయికి ఎదగాలని తపనతో గ్రూప్ 1 కి సీరియస్ గా ప్రిపేర్ అయినాడు. గ్రూప్ వన్ సాధించాడు ఖమ్మం జిల్లా భవన శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించాడు. ఈ సందర్భంగా అక్షిత దిన పత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ తను గ్రూప్ వన్ ఉద్యోగం సాధించడంలో తల్లిదండ్రులతో పాటు భార్య శిరీష సహకారం ఎంతో ఉన్నదన్నారు.తెలంగాణలో తొలి గ్రూప్-1 ద్వారా ఆర్డీఓగా ఎంపిక కావడం మొదటి పోస్టింగ్ బాధ్యతలు ఖమ్మంలో పొందటం ఆనందంగా ఉందని తెలిపారు

పారదర్శకమైన సేవలు అందిస్తాం

**ఆర్టీవో ధర్మపురి జగదీష్**

వాహనదారుల రిజిస్ట్రేషన్ లైసెన్స్ ల విషయంలో పారదర్శకమైన సేవలు అందిస్తామని దళారీలను నమ్మాల్సిన అవసరం లేదని తెలిపారు ప్రజలకి లైసెన్స్ విషయంలో గానీ వెహికల్ రిజిస్ట్రేషన్ విషయంలో గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవ చేస్తారని అన్నారు

## ఘనంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో 'సప్త శక్తి సంగం' నిర్వహణ




**కూకట్పల్లి (ప్రజాబలం )నవంబర్ 13:** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల, కె.పి.హెచ్.బి లో 'సప్త శక్తి సంగం' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ప్రాంత బాలిక విద్య ప్రముఖ్ డాక్టర్ నీలిమ రావు పీచారా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా సుజన ప్రభ కుటుంబ ప్రబోధన్ పర్యావరణ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా ప్రసంగించారు. కుటుంబం సమాజానికి మూలస్తంభమని, మంచి కుటుంబ విలువలతో పెరిగిన వ్యక్తులే సమాజ అభివృద్ధికి పునాది వేస్తారని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా స్వీకరించి, చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని మహిళలకు ప్రేరణ ఇచ్చారు.

అదేవిధంగా, మరో వక్త కోన లక్ష్మి కుమారి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై ప్రసంగించారు. మహిళలు కుటుంబం, విద్య, ఉద్యోగం, సేవా రంగాల్లో సమానంగా దోహదం చేస్తూ దేశ ప్రగతికి కీలకంగా ఉన్నారని ఆమె వివరించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ సమాజ సేవతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళల హక్కులు మరియు సమాజ అభివృద్ధికి దోహదం చేస్తున్న వరలక్ష్మి ,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ,విశ్వ హిందూ పరిషత్, తెలంగాణ కెల్లా శ్రీలత లయన్స్ క్లబ్ బంజారా హిల్స్ కెల్లా శ్రీలత ని సన్మానించడం జరిగింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల బాలికా విద్య ప్రముఖ్ లక్ష్మి వర్ధని , అతిథులకు, పోషకులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపారు.

# గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్**

**టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్**

**గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్**

**హెచ్సీఏ అక్రమాల పరంపరను విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు**

**ఐదు జోన్ల నుండి 30 జట్ల ఎంపికకు రంగం సిద్ధం**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు**







**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆదేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం

2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు

కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్సరాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.

**హెచ్ సి ఏ అక్రమాల పుట్ట**

**నరాల నరేష్ మోహన్ నాయుడు**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెటర్ల పాలిట చీడపురుగుల మారిందని ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అన్నారు.

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చినటువంటి వ్యవస్థ కాదు.. 1986 లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి గారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లోనే బీసీసీ ఆమోదంతో ఇది ముందుకెళ్ళింది మీకు తెలిసి చేస్తున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అరాచకాలు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తరపున కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్ చేయాలని ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చినటువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్ ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్ క్రికెటర్లు ఎండి ఇర్షాద్ రాజశేఖర్ వెంకట్ ఫణి ఖయ్యూం రాధిక, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గా నరేష్ మోహన్ నాయుడు



**ఖమ్మం ప్రతినిధి నంబర్ 13 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ సమావేశం కే ఎల్ సి లో జరిగింది ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా బాడీ ని అధ్యక్షులు కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రకటించారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గా నరాల నరేష్ మోహన్ నాయుడు ప్రకటించారు ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తనకి ఈ బాధ్యత అప్ప చెప్పిన ప్రదీప్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాజరైన నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు

# సి.పి.ఐ బస్సు జాతను విజయవంతం చేయండి

## కరపత్రాలను రిలీజ్ చేసిన సిపిఐ నాయకులు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 13:**భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపైన పురుడు పూసుకుని నేటికీ 100 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జిల్లాలో తలపెట్టిన బస్సు యాత్రను విజయంతం చేయాలని కోరుతూ గురువారం ఏ.ఐ.టి.యూ.సి కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ

కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర ఉద్యమం నుండి మొదలుకుంటే భారత దేశవ్యాప్తంగా ప్రజల కోసం కార్మిక వర్గం కోసం భూమికోసం భుక్తి కోసం విరోచితమైనటువంటి పోరాటాలు చేసిన చారిత్రకమైన చరిత్ర ఉందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసి భారత ప్రజానీకం కోసం ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ భారత గడ్డపైన ప్రాణ త్యాగం చేసి చరిత్రను సృష్టించిన కమ్యూనిస్టు పార్టీ తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటంతో బాంచను దొర అన్న ప్రజలచే బంధు కులు పట్టించి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి బీదలకు భూములు ఇచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ వంద సంవత్సరాల ఉత్సవాలను డిసెంబర్ 26 నఖమ్మం పట్టణంలో 5 లక్షల మందిచేత భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 15 నుండి కొమరం భీం జిల్లా జోడేఘాట్ నుండి బస్సు జాత బయలుదేరి భద్రాచలం వరకు కొనసాగుతుందన్నారు.ఈ జాతకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పాల్గొని ప్రారంభిస్తారని అన్నారు. జాతీయ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, తక్కలపల్లి శ్రీనివాసరావు, కలవేన శంకర్, సింగరేణి విభాగం నాయకులు అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సారథ్యంలో జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ అధ్యక్షతన కరపత్రం రిలీజ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకుడు రాయబారపు వెంకన్న, బండారి రాజేశం,అంతోని దినేష్, జెట్టి మల్లయ్య, తాళ్ల పెల్లి వీరన్న, కలువల శ్రీనివాస్, ఎండి రసూల్,గడ్డం సంతోష్, అమాలి సంఘం డి.సంపత్, పూరెళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .

# ప్రతిభ చాటి పథకాలు సాధించాలి

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల అందజేత

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేర వేణు గోపాల్ రావు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 13:**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి నల్గొండ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్కు బయలుదేరిన అండర్ 17 ఇయర్స్ బాయ్స్ కు మందమర్రి పట్టణానికి చెందిన ఆర్.టి.ఎ ఏజెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర వేణుగోపాలరావు జెర్సీలు అందజేశారు.

ఈనెల 14, 15, 16 తేదీల్లో నల్లగొండ జిల్లాలో స్టేట్ లెవెల్ ఫుట్బాల్ టోర్నమెంటు కు వెళ్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి అండర్ 17 క్రీడాకారులకు తమవంతుగా ఏమైనా చెయ్యాలనే తపనను పిల్లలు బేర నిర్మిత, బేర మేనిత లు తన తండ్రి బేర వేణు కు వ్యక్తం చేయగా, తమ కోరిక మేరకు జెర్సీలు స్పాన్సర్ చేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా బేర వేణు గోపాల్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యతను కనబరచి క్రీడల్లో రాణించి విజయం సాధించి జిల్లాకు కప్ ను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్, పీడీలు రాజయ్య, రమేష్, కోచ్ గాలిపెల్లి సురేందర్ లు పాల్గొన్నారు.

# బాల్య వివాహల నిర్ములన పై అవగాహనా కార్యక్రమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో %-% బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా, నంది కంది గ్రామపంచాయతీ లో మరియు జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాల్య వివాహల నిర్ములన పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి మాట్లాడుతూ బాల్య వివాహలు నిషేధ చట్టం 2006 గురించి, పోష్ యాక్ట్ , పోక్స్ యాక్ట్,హెల్ప్ లైన్ నంబర్స్, సోషల్ మీడియా, ఆడపిల్లల ప్రాముఖ్యత, విద్య యొక్క ప్రాముఖ్యత మరియు తదితర అంశాల గురించి వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త, పంచాయతీ సెక్రెటరీ, మెడికల్ ఆఫీసర్, పాఠశాల ప్రిన్సిపాల్, జెండర్ స్పెషలిస్ట్, హెల్త్ ఎడ్యుకేటర్, ఏ యన్ యమ్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ , స్కూల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఉగ్ర మూలాలపై పాలకుల నిర్లక్ష్యం..!

**ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో భద్రతా శూన్యం!**

**పాతబస్తీగా ఖమ్మం..రోహింగ్యాలకు ఆశ్రయం, పరాయి దేశాలకు సమాచారం.**

**ఉగ్రవాదంపై గళమెత్తితే అణచివేత ధోరణి.**

**ప్రగతి కుంటుబడింది, ఉగ్రవాదం పెరుగుతోంది.**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ పాలనపై నెల్లూరి కోటేశ్వరరావు సంచలన విమర్శలు!**



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం)** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల మత్తులో మునిగి తేలుతూ, ప్రజల భద్రతను పూర్తిగా విస్మరించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉగ్రదాడుల మూలాలు ఖమ్మం నగరంలో ఉండటం అత్యంత బాధాకరం, ఆందోళనకరం అని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ప్రారంభమైన నాటి నుంచి ఖమ్మం నగరం స్లీపర్ సెల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని, ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో ఈ నగరం హైదరాబాద్ పాతబస్తీ మాదిరిగా ఉగ్ర అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సున్నితమైన అంశాన్ని గతంలో అధికారులకు, కాంగ్రెస్ నేతలకు ఫిర్యాదు చేసినా, వారు పెడచెవిన పెట్టారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యంగా ఖమ్మం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, తక్షణమే తమ కమిషన్ల మత్తులోంచి మేల్కొని, ప్రజల భద్రత అనే వాస్తవంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు.

**ఉగ్ర మూలాలపై పాలకుల మౌనం**

దేశంలో ఇటీవల జరిగిన పలు ఉగ్రవాద ఘటనలకు సంబంధించిన మూలాలు ఖమ్మం నగరంలో ఉన్నాయనే నిఘా వర్గాల హెచ్చరికలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై కోటేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైన దగ్గర నుంచీ ఖమ్మం నగరంలో స్లీపర్ సెల్స్ యాక్టివిటీ పెరిగిందనే ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిఘా వైఫల్యాన్ని ఒప్పుకోవట్లేదు. ఇక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించడం వల్ల, ఇక్కడ జరుగుతున్న కీలక సమాచారం పరాయి దేశాలకు చేరిపోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సంబంధించిన వ్యక్తులు ఖమ్మంలో యథేచ్ఛగా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమన్నారు.

**ముగ్గురు మంత్రులు ఉన్నా శూన్యం**

ప్రధానంగా, ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, జిల్లాలో అభివృద్ధి కుంటుబడింది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, రాష్ట్రంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేకపోయిందని, దీనికి మంత్రుల నిర్లక్ష్యం మరియు కమిషన్లపై ఉన్న అత్యధిక దృష్టినే కారణమని ఆయన ఎత్తిచూపారు. మంత్రులు తమ సమయాన్ని జిల్లా అభివృద్ధిపై కాకుండా, వ్యక్తిగత ప్రయోజనాలపైనే కేంద్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**ప్రశ్నిస్తే కేసులు పెట్టడం పరిపాటి**

ఉగ్రవాదం వంటి అత్యంత సున్నితమైన, ముఖ్యమైన విషయంపై భారతీయ జనతా పార్టీ నాయకత్వం కాంగ్రెస్ పాలకులను ప్రశ్నించినప్పుడు, విమర్శలకు సమాధానం చెప్పడానికి బదులుగా, కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షం గళాన్ని అణచివేయాలని చూసే ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్ర మూలాలపై దృష్టి సారించి, ఖమ్మం భద్రతకు కట్టుబడి ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో దొంగల సత్యనారాయణ గుత్తా వెంకటేశ్వర్లు ,నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేషు, బండారి నరేష్ ,సుదర్శన్ మిశ్రా, రవి రాథోడ్ ,రజినీ రెడ్డి , కృష్ణారావు, సురేందర్ రెడ్డి, సైదేశ్వర్ రావు, రవి గౌడ్, నెల్లూరి బెనర్జీ, బోయినపల్లి సురేష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# GHMC పై దృష్టి పెట్టమని అధిష్ఠానం చెప్పింది

# జెట్టి కుసుమ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి




- ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే ఆసక్తి నాకు లేదు
- నాకు జాతీయ రాజకీయాలపై ఆసక్తి ఉంది
- పార్టీ ఆర్గనైజేషన్ పనులు చేయడమే నాకు ఇష్టం
- ఒడిశాతో పాటు తెలంగాణలోనూ పని చేస్తాను
- GHMC పై దృష్టి పెట్టమని అధిష్ఠానం చెప్పింది
- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుస్తుంది
- EVMలు వచ్చాక రిగ్గింగ్ చేయడానికి అవకాశమే లేదు
- గ్రేటర్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- ఏఐసీసీ కార్యదర్శిగా నియమించినందుకు సంతోషంగా ఉంది
- నాకు పదవి రావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు
- పనిచేస్తే పదవులు దక్కుతాయని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించింది
- ఒడిశా రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుస్తుంది
- మేనిఫెస్టోలో చెప్పని అంశాలను కూడా రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తోంది



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గురువారంనాడు గాంధీభవన్‌లో అల్‌ఇండియా కాంగ్రెస్ కమీటీ కార్యదర్శి కుసుమ్ కూమార్ ఓడిషా రాష్ట్ర ఇంఛార్జ్‌గా నియమితులైన తరువాత గాంధీభవన్ కు విచ్చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిజేసిన ఎఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్ కూమార్‌యాదవ్ ,చక్రవర్తి ,బాల్‌రాజ్ క్రిష్ణ, కూమార్ ,శేఖర్ తదితరులు

# సంగారెడ్డిలో ఘనంగా బాలల దినోత్సవం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/మానసిక వికలాంగతతో బాధపడుతున్న పిల్లలు మన సమాజంలో అంతర్భాగం. వారికి సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాస్టల్ గడ్డలో ఉన్న సహారా ప్రాథమిక పునరావాస కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఇలాంటి సమగ్ర పునరావాస కేంద్రాలు ఏర్పాటు తో వికలాంగత పిల్లలకు ప్రయోజనం కలుగుతుంది అని అన్నారు,పిల్లల కోసం సంస్థ చేపడుతున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ వంటి సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలోని అంచున ఉన్న పిల్లలకు ప్రేమ, శ్రద్ధ, విద్య, ఆరోగ్యం అందించాలనే సంకల్పాన్ని బలపరుస్తూ సహారా కేంద్రం సేవలు వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి అని కలెక్టర్ అన్నారు. సహారా కేంద్రం ఆదర్శప్రాయంగా ఉంది అని అభిప్రాయపడ్డారు,సహారా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రతిమా రెడ్డి, డైరెక్టర్ శంకర్లు కేంద్రం కార్యకలాపాలను కలెక్టర్ కు వివరించారు . ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ... త్వరలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం ఇన్‌క్లూజివ్ స్కూల్ ప్రారంభించే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని వారు వెల్లడించారు. సాధారణ విద్యార్థులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు కలిసి చదివే విధంగా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ పద్ధతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో 50 మందికి పైగా పిల్లలు వివిధ థెరపీలను పొందుతున్నారని తెలిపారు. ఇతర సేవలతో పాటు, సహారా సంస్థ ఒక ఇన్‌క్లూజివ్ ఆసుపత్రిని కూడా నిర్వహిస్తోంది. ఇక్కడ పిల్లలు, పెద్దలు అందరూ వైద్య, మానసిక, శారీరక పునరావాస సేవలు పొందుతున్నారు. అలాగే వికలాంగుల నైపుణ్యాభివృద్ధి కోసం వృత్తి శిక్షణా కేంద్రం ద్వారా హస్తకళలు, కంప్యూటర్ నైపుణ్యాలు, చిన్న వ్యాపార శిక్షణ వంటి కోర్సులు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తల్లిదండ్రులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో చెక్కపల్లి రోడ్డు లో గల కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కరస్పాండెంట్ నరాల దేవేందర్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం యొక్క రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ పరిశీలించి వారిని అభినందించారు. వివిధ పాఠశాలలకు చెందిన స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ని సందర్శించి విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ నీ తిలకించారు. కిడ్స్ కాన్వెంట్ స్కూల్ పిల్లలు వివిధ రకాల ప్రాజెక్ట్ గురించి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసిపియా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తామని, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బహుమతులు గెలుచుకున్నారని, పిల్లలలో సృజనాత్మకత పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ.**

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వృత్తి ధర్మంలో భాగంగా ఈ నెల 12వ తేదీన నిర్మల్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది పి. అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్, అశోకులు వారి సిబ్బంది న్యాయవాది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ, పోలీసుల దుశ్చర్యకు నిరసనగా గురువారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదుల అందరూ నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, విద్యాసాగర్ రావు, పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ, పెంట రాజు, పర్లపల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళా న్యాయవాదులు పద్మ, అన్నపూర్ణ, పడిగెల మమత, నయామ నాసారి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తికి ఘన సన్మానం.

**మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన రాధిక జైస్వాల్ ను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్, గుజ్జే మనోహర్, గుడిపల్లి మహేష్ కుమార్, రాజశేఖర్, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com